13 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 77 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## దేవాలయ భూములు కాపాడుతాం

- కడ్తాల్ విలేజ్ లో డిజిటలైషన్ ను ప్రారంభించిన మంత్రి సురేఖ

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**



రాష్ట్రంలో ఎండోమెంటు భూములను కాపాడుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. మంగళవారం ఎండోమెంట్ ఆఫీసు (బొగ్గులకుంట) లో బోనాల కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక సంవత్సరంలో ఎండోమెంట్ లాండ్స్ డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. దేవదాయ భూములను పరిరక్షించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్టు ఆమె పునర్ ఉద్ఘాటించారు.

# రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

### వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు

### అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు

### అటవీశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

**హైదరాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):** రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ –టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి




## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆ0దేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష



## తెలంగాణ జిల్లాల్లో
# భారీ వర్షాలు

- ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ
- భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల
- నీట మునిగిన వరంగల్ జంటనగరాలు
- మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు



## తిక్కరేగిందంటే బ్రహ్మోస్‌తో అంతుచూస్తాం

- పాక్ ప్రేలాపనలపై మండిపడ్డ మిథున్
- బిలావల్ భుట్టో వ్యాఖ్యలపై ఆగ్రహం



**కోల్‌కతా,ఆగస్ట్ 12( వెలుతురు):** భారత్‌తో యుద్ధం రావొచ్చంటూ పిచ్చి ప్రేలాపనలు చేసిన పాక్ నేత బిలావల్ భుట్టోపై బీజేపీ నేత మిథున్ చక్రవర్తి మండిపడ్డారు. తిక్కరేగిందంటే మిసైళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. ఇలాంటి వ్యాఖ్యలకు మాకు తిక్క రేగిందంటే వరుస పెట్టి బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగిస్తామని అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత డ్యాములు కూల్చేస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ మునీర్

# నెలాఖరులోపు ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించండి

- శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించండి
- అధికారులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశం
- తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై కేంద్ర మంత్రి ప్రత్యేక దృష్టి
- పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను అభినందించిన కేంద్ర మంత్రి
- వచ్చే నెలలో సెపీ కార్యాలయాలను సందర్శించాలని కేంద్ర మంత్రి నిర్ణయం
- దేశవ్యాప్తంగా 12800 శత్రు ఆస్తులున్నాయని వెల్లడించిన అధికారులు
- 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని వివరణ
- ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్ కు రూ.107 కోట్ల ఆదాయం



**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 12:** స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈనెలాఖరు (ఆగస్టు 31)లోపు పరిష్కరించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. దీంతోపాటు దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న శత్రు ఆస్తుల (ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటి వరకు ఎనిమీ ప్రాపర్టీస్ విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. మంగళవారం రోజున న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో కేంద్ర బండి సంజయ్ స్వాతంత్ర్య సమరయోధులు మరియు పునరావాస విభాగం (FFR) సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక (CEPI) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసంపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సైనిక్ సత్కార యోజన (SSSY) కింద

# బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

- భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
- త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల



**కరీంనగర్,ఆగస్ట్ 12( వెలుతురు):** కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే,

## గాజాలో మారణహోమం అంటూ పోస్ట్

- కాంగ్రెస్ ఎంపి ప్రియాంక వాద్రాపై ఇజ్రాయిల్ విమర్శలు



# బీహార్ ఓటర్ల జాబితా సవరణ




- విచారణచేపట్టిన సుప్రీంకోర్టు,
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం,
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12( వెలుతురు):** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్,

## పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

- ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు
- స్త్రీశక్తి సన్నద్ధతపై చంద్రబాబు నాయుడు సమీక్ష



**అమరావతి,ఆగస్ట్12( వెలుతురు):** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి’ సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సీఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్ధంగా చేయాలని, అందుకు తగ్గట్టు–

## 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు

- 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా
- ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి

**మునుగోడు వెలుతురు ఆగస్టు 12:** నల్గొండ జిల్లా మునుగోడు మండలం ఎలగలగూడెం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తో కలిసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్...

- మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజ్ గోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టె
- నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నా..
- మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దు
- ఇస్తామన్నమాట ఆలస్యమైంది సమీకరణాలు కుదరటం లేదు అంటున్నారు
- ఎందుకు కుదరటం లేదు సమీకరణలు??
- ఎవరడ్డుకుంటున్నారు రాకుండా
- నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని
- పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని
- ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది
- 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు



- 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా
- ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి
- ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న
- ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి
- భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా పని చేశాను నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది
- ప్రభుత్వ దవాఖానక పోతే పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైవేటు పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నాయి పేదవాళ్ల కండగా ఉండాలని నేను కష్టపడుతున్న.
- ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు

(మొదటి పేజీ తరువాయి..)

## తిక్కరేగిందంటే బ్రహ్మోస్‌తో అంతుచూస్తాం

చేసిన వ్యాఖ్యలపై కూడా మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో ఘాటు- వ్యాఖ్యలు చేశారు. '140 కోట్ల మంది మూత్ర విసర్జన కోసం డ్యామ్ కట్టే ఆలోచనలో ఉన్నాము. ఆ తరువాత డ్యామ్ గేట్లు- తెరిస్తే భారీ సునామీ వస్తుంది. ఇదంతా బిలావల్‌ను ఉద్దేశించి అన్నాను. పాక్ ప్రజలపై నాకు ఎలాంటి కోపం లేదు' అని మిథున్ చెప్పారు. అమెరికా మద్దతు లభించడమో మరొకటో తెలీదు కానీ గత కొద్ది రోజులుగా పాక్ నేతలు మళ్లీ పిచ్చి ప్రేలాపనలు మొదలెట్టారు. అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అణు హెచ్చరికలు చేశారు. తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. ఈ క్రమంలో పీపీపీ పార్టీ నేత బిలావల్ భుట్టో కూడా రెచ్చిపోయారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం మినహా మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి భారత్ కల్పిస్తోందంటూ అన్యాయంగా బెదిరింపులకు దిగారు. పాక్‌తో ఘర్షణల్లో ఓటమి కారణంగానే భారత్ సింధు నదులపై డ్యామ్‌ల నిర్మాణానికి నడుం కట్టిందని అన్నారు. పహల్గాం దాడి తరువాత భారత్ పాక్‌కు బుద్ధి చెప్పేందుకు బహుళ అంచెల వ్యూహం ప్రయోగించింది. అటు- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలను మట్టి కరిపించడంతో పాటు సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని కూడా నిలుపుదల చేసింది. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఆధారంగా ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని అప్పట్లో భారత్ పేర్కొంది. తమపై పాక్ అకారణంగా విషం చిమ్ముతున్న నేపథ్యంలో ఒప్పందాన్ని కొనసాగించలేమని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పాక్ నేతల తీరుపై మిథున్ చక్రవర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు- ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

## పక్కాగా ఉచిత బస్సు ప్రయాణ పథకం

సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సీఎం నిర్దేశిరచారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు. ఈపోస్ మిషన్లకు జీపీఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శు భ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ఎ÷-లాంట్లు- ఏర్పాటు- చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావాలి. అవసరమైన చోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటు- చేయాలి. ప్యాసింజర్లకు సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటు-లో ఉండాలి. రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు.

## గాజాలో మారణహోమం అంటూ పోస్ట్



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12( వెలుతురు):**

వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ వర్సెస్ ఇజ్రాయెల్‌గా మారింది. ఇజ్రాయెల్‌పై ప్రియాంకాగాంధీ పెట్టిన పోస్ట్ దుమారం రేపుతోంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తోందని.. ఇప్పటికే 60,000 మందికి పైగా చంపారని.. అందులో 18,430 చిన్న పిల్లలు చనిపోవడం దారుణం అన్నారు. ఇప్పుడు వందలాది మంది పిల్లలు సహా లక్షలాది ప్రజలు ఆకలితో మరణించేలా చేయడం ఘోరం అని వ్యాఖ్యానించారు. మౌనం, నిస్సాహాయత కారణంగా ఈ నేరాలకు వీలు కల్పించడం కూడా నేరమే అని అన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ ఇంత విధ్వంసం సృష్టిస్తుంటే.. భారత ప్రభుత్వం మౌనంగా ఉండటం సిగ్గుచేటు- అని ప్రియాంకాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రియాంక ఆరోపణలను భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. మీ మోసం సిగ్గుచేటు-అని వ్యాఖ్యానించారు. జాతి నిర్మూలన వాదనను ఖండించారు. ఇజ్రాయెల్.. హమాస్ ఉగ్రవాదులను మాత్రమే చంపిందన్నారు. పౌరులను హమాస్ మానవ కవచాలుగా ఉపయోగించుకుని దారుణలకు పాల్పడిందని గుర్తుచేశారు. గాజాలోకి ఇజ్రాయెల్ 2 మిలియన్ టన్నుల ఆహారాన్ని అందించిందని చెప్పారు. కావాలనే హమాస్.. పౌరులను నిర్బంధించి.. ఆకలిని సృష్టిస్తోందని తిప్పికొట్టారు. గత 50 సంవత్సరాల్లో గాజా జనాభా 450 శాతం పెరిగిందని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

## తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

**హైదరాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):**

తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్‌స్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తూ.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉదృతంగా ప్రవహిస్తోంది. గోల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గోల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్ధిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## నెలాఖరులోపు ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించండి

పెండింగ్‌లో ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు, వారిపై ఆధారపడ్డ జీవిత భాగస్వాములు/కుమార్తెల పెన్షన్ కేసుల పరిష్కారంలో సాధించిన పురోగతి వివరాలను సైతం వివరించారు. స్వాతంత్ర్య సైనిక్ సత్కార యోజన (SSSY)కు సంబంధించి హెూంమంత్రిత్వ శాఖవద్ద 26 వేల 623 మంది ఫైళ్లు పెండింగ్ లో ఉండగా, ఇప్పటి వరకు 13 వేల మందికిపైగా పరిష్కరించినట్లు తెలిపారు. దాదాపు 12212 మందికి లబ్ది చేకూరినట్లు పేర్కొన్నారు. అట్లాగే స్వాతంత్ర్య సమర యోధుల పెన్షన్లకు సంబంధించి 8829 ఫైళ్లు పెండింగ్ లో ఉండగా, ఇప్పటి వరకు 6700 ఫైళ్లను క్లియర్ చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు 2103 మందికి లబ్ది చేకూరినట్లు తెలిపారు. ఎనిమి ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు) విషయానికొస్తే... దేశవ్యాప్తంగా 12800 శత్రు ఆస్తులున్నాయని సంబంధిత విభాగం అధికారులు మంత్రి ద్రుష్టికి తెచ్చారు. వీటిలో 1427 ప్రాపర్టీస్ కు సంబంధించిన వివాదాలను పరిష్కరించి ఆయా ఆస్తులను ప్రభుత్వ ఆధీనంలోకి తెచ్చినట్లు తెలిపారు. 1300కుపైగా ప్రాపర్టీస్ యూపీకి సంబంధించినవేనని వివరించారు. మరో 616 ఎనిమీ ప్రాపర్టీస్ లో వేలం వేయగా, వాటిలో 313 ఆస్తుల వేలం ప్రక్రియ పూర్తయిందన్నారు. వాటిద్వారా రూ.107 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వానికి సమకూరినట్లు పేర్కొన్నారు. ఎనిమీ ప్రాపర్టీస్ కు సంబంధించి 3,300కుపైగా కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. అందులో 440 ఆస్తులకు సంబంధించి ఇప్పటికే సర్వే పూర్తయ్యిందని వివరించారు. ఈ సందర్భంగా ఫ్రీడం ఫైటర్స్, ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పరిష్కారంలో అధికారులు తీసుకున్న చర్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. పెండింగ్ లో ఉన్న మిగిలిన పెన్షన్ దరఖాస్తులను సైతం వేగవంతం చేసి ఈనెలాఖరు (ఆగస్టు 31) లోపు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవసరమైన పత్రాలు అందకపోవడం వల్ల పలు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు పేర్కొనడంతో వెంటనే ఈ విషయంపై రాష్ట్రాలకు లేఖలు పంపాలని స్వాతంత్ర సమరయోధులు, పునరావాస విభాగం జాయింట్ సెక్రటరీని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల నుండి పత్రాలను సేకరించి, పెన్షన్ మంజూరును వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలను రాష్ట్రాలకు పంపాలని కోరారు. శత్రు ఆస్తుల విషయంలో ఉన్న వివాదాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక ద్రుష్టి సారించాలని సంబంధిత విభాగం అధికారులను కేంద్ర మంత్రి కోరారు. అందులో భాగంగా యుద్ధ ప్రాతిపదికన సర్వే, సరిహద్దు నిర్ధారణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై పూర్తి వివరాలు అందించాలని కేంద్ర మంత్రి ఆదేశించారు. మరోవైపు పెద్ద సంఖ్యలో శత్రు ఆస్తులు ఉన్న రాష్ట్రాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ వెంటనే ఆయా రాష్ట్రాలకు లేఖలు పంపి, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అలాగే వచ్చే నెలలో CEPI శాఖ కార్యాలయాలను స్వయంగా సందర్శించి పురోగతిని సమీక్షించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఈ సమావేశానికి జాయింట్ సెక్రటరీ (FFR) తోపాటు ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షకుడు ఆర్. ప్రసన్న, అలాగే FFR విభాగం, CEPI కార్యాలయం సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది.

బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు.

పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు.

కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పుదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది.

ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

వెలుతురు

## తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాకు డిఎస్పి అభినందనలు



**తూప్రాన్, ఆగస్టు, 12. వెలుతురు న్యూస్ :**
తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలో అత్యుత్తమ సేవలు అందించిన తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాను డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం రివార్డ్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, ప్రజల భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేసే సిబ్బంది అందరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, రామాయంపేట సిఐ వెంకటరాజుగౌడ్, నర్సాపూర్ సిఐ జాన్, తూప్రాన్ ఎస్.ఐ శివానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హౌజ్ అరెస్ట్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**- కాంగ్రెస్ అరాచక పాలనకు నిదర్శనమిది**
**- పెద్దమ్మ గుడిలో పూజలు చేస్తే తప్పేంది?**
**- గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయరెందుకు?**
**- జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక వర్గం వారిని మెప్పించేందుకు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తారా?**



**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 12:**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును రాష్ట్ర ప్రభుత్వం హౌజ్ అరెస్ట్ (గృహ నిర్బంధం) చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బంజారాహిల్స్ పెద్దమ్మ గుడివద్ద హిందూ సంఘాలు నిర్వహించే కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లే ప్రోగ్రాం లేకపోకపోయినా రామచంద్రరావును అడ్డుకోవడంపైనా మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయం తెలిసిన వెంటనే తీవ్రంగా స్పందించారు. "అయినా పెద్దమ్మ గుడికి హిందువులు పోతే తప్పేంది? రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? భాగ్య నగర్ లో హిందూ సంఘాలను, బీజేపీ కార్యకర్తలందరినీ అరెస్ట్ చేయడం మూర?త్వం"అని పేర్కొన్నారు. ఒక పథకం ప్రకారమే కాంగ్రెస్ వ్యవహరిస్తున్నట్లు కన్పిస్తోందన్నారు. పెద్దమ్మ గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయకుండా శాంతియుతంగా పూజలు నిర్వహించే హిందూ సంఘాల నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గం. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్లాంటి కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మనోభావాలతో ఆటలాడుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే రోజులు రాబోతున్నాయని అన్నారు.ద

## బీజేపీలో చేరే వారికి రాజాసింగ్ హెచ్చరిక



పార్టీలో చేరే ముందు కొన్ని మాటలు యాదిలో పెట్టుకోండి.. మరికొన్ని రాసి కూడా పెట్టుకోండి
బీజేపీలో వచ్చే ముందు కొందరితో చర్చించి, ఆ తర్వాత చేరండి
నాగం జనార్ధన్ రెడ్డి, విజయశాంతి, జితేందర్ రెడ్డి ఎందుకు బీజేపీలో చేరి, మళ్ళీ వెళ్లిపోయారో ఆలోచించండి
బీజేపీలో చేరాక మీరు అనుకున్నది మీ నియోజకవర్గంలో జరగదు
మీతో పాటు చేరిన కార్యకర్తలకు మీరు ఏ పదవి ఇప్పించలేరు
మీకే టికెట్ వస్తుందన్న గ్యారెంటీ ఉండదు
మొదట్లో ఫస్ట్ సీట్లో ఉంటారు.. మెల్లగా లాస్ట్ సీట్లోకి తోసేస్తారు
తెలంగాణ బీజేపీలో కొంతమంది రాక్షసులు ఉన్నారు.. ఈరోజు కాకపోతే రేపైనా ఆ రాక్షసులు నాశనం అవుతారు - రాజాసింగ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**

## సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

**- స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):**
న్యాయవాదులు గట్టు- వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతుల ను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు.



సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు- చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలి

**- బీసీ రిజర్వేషన్స్ రాజ్యాంగ లోని 9వ షెడ్యూల్ చేర్చాలి**
**- మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం**



**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 12:**
న్యూఢిల్లీ తెలంగాణ భవన్, గురజాడ హాల్ సమావేశ మందిరం లో మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 12-08-2025,మంగళ వారం బీసీ లకు 42%రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించి, తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లును భారత రాజ్యాంగ లోని 9వ షెడ్యూల్ లో చేర్చాలి, అని తెలంగాణ ఎంపీ ల ఫోరం కన్వీనర్ నగర్ కర్నూల్ ఎంపీ డా: మల్లురవి పాల్గొని ప్రసంగించారు బీహార్లో రిజర్వేషన్లు పెంచడానికి ఎట్లా సాధ్యం అయిందని అయిందని ప్రశ్నించారు, బీహార్ ఎన్నికలు రిజర్వేషన్లు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ డాక్టర్ మల్లు రవి ఇచ్చారు, విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పనకు అన్నిపార్టీలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లలలో ముస్లిం మైనారిటీలకు లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తోంది అని ఆరోపిస్తున్నారు కానీ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాని బీజేపీ నేతలు ఎప్పుడు కూడా బీసీ రిజర్వేషన్లు పెంపు కొరకు ఎక్కడ కూడా కనీసం స్పందించలేదు అదేవిధంగా బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, హర్యానా, మోడీ గారి సొంత రాష్ట్రంలో కూడా ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి బీజేపీకి దమ్ము ఉంటే అక్కడ తొలగించాలి అని డిమాండ్ చేశారు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారే బీసీల రిజర్వేషన్ కోసం పాటుపడుతున్నారు అని అభిప్రాయం వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ పక్ష నేత రాహుల్ గాంధీ ఎప్పటికి అప్పుడు బీసీల రిజర్వేషన్లు, సామాజిక న్యాయం కోసం మాట్లాడుతున్నప్పుడు బీజేపీ నేతలు పార్లమెంటు లో హేళన చేశారు తప్ప ఏ ఒక్క బీజేపీ నాయకుడు కూడా చిత్తశుద్ధితో పార్లమెంట్ లో బీసీ ల అభ్యున్నతి కోసం మాట్లాడిన దాఖలాలు లేవు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే బీసీ లకు 42% కట్టుబడి ఉందని అన్నారు ఏవిధం చూసిన పార్టీ లు అన్నికుడా బీసీ మంత్రాన్ని జపిస్తున్నాయి కానీ ఆచరణ లో మాత్రం ముందు ఉండటం లేదు అని చెప్పుకోవాలి, పార్లమెంట్ లో మహిళ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ఆ బిల్లు లో కనీసం ఎక్కడ కుడా బీసీ మహిళలకు సబ్ కోట ప్రస్తావన లేకుండా మహిళ రిజర్వేషన్లు బిల్లు రూపొందడమే బీజేపీ ప్రభుత్వం కి బీసీలపై ఉన్న ప్రేమ ను చూపిస్తుంది అని చెప్పవచ్చును. ఈ కార్యక్రమంలో ముఖ్యాఅతిదిగా పాల్గొన్న రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ బీజేపీ లోకల్ బాడీస్ లో బీసీ లకు ప్రాతినిధ్యం తగ్గించడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన మాట్లాడుతూ ఆరోపించారు,

జాతీయ బీసీ మేధావుల సంఘం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ బీసీ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడ్డుపడుతున్నారు అని భవిష్యత్ లో బీజేపీ కి పుట్ట గతులు లేకుండా బీసీలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు,

ఈ కార్యక్రమంలో తొలుపునూరి క్రిస్టోఫర్ గౌడ్ చీఫ్ అడ్వైసర్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, మాట్ల జయంతి గౌడ్ జాతీయ బీసీ మహిళ జేఏసీ చైర్మెన్ ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, గిరగని భిక్షపతి గౌడ్ పేదల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు, తావటం సత్యం నేత బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, కొత్త వినయ్ బాబు బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షులు రజక రిజర్వేషన్ పోరాట సమితి,పెంట అజయ్ పటేల్ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు,కొండపల్లి రజిత పటేల్ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఎర్రం సంజీవ పటేల్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, దొంగ్లి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, పులియా గారి అంబాదాస్, పులియా గారి సరిత బీసీ మహిళ నాయకులు, కృష్ణ కుమారి, రాకేష్ దత్త, పరందమ సాయి కుమార్ సంతోషి, లాలితక్క, మహేష్ గంగ పుత్ర ,విశ్వ, కాల్వ మధు బాబు, కర్నాటి శివ రామకృష్ణ, బుచ్చయ్య లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

**- బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు**
**- గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు**




**హైదరాబాద్,ఆగస్ట్12( వెలుతురు):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.




# మూడురాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

**- ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం**
**- రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12( వెలుతురు):**
ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది. దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.



# సంపాదకీయం.. పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొనన్నటి ఆపరేషన్ సింధూర్‌తో బుద్ది రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గగరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి



లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యా కాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్థ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ – ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్థరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో సుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ది చెప్పాల్సిందే.

# విద్య వెలుగులోనూ చీకట్లు - విముక్తి ఎందుకు దూరం?

## విద్య ఒక మానవ హక్కు మాత్రమే కాకుండా, సమాజ ప్రగతికి పునాది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21A ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత, తప్పనిసరి విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత. అయినప్పటికీ, వాస్తవం ఏమిటంటే – పాలకులు ఈ బాధ్యతను సగం మనసుతోనే నిర్వహిస్తున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి.ఎన్నికల సమయంలో విద్యా సమస్యలు అరుదుగానే ప్రధాన అజెండాగా వస్తాయి. ప్రజల్లో తక్షణ ఫలితాలు ఇచ్చే పథకాలు (ఉచిత బియ్యం, నగదు పథకాలు) కంటే విద్యా సంస్కరణలు తక్షణ ఓటు లాభం ఇవ్వవు. అందువల్ల పాలకులు విద్యపై పెట్టుబడి పెట్టడానికి పెద్దగా ఉత్సాహం చూపించరు.

యునెస్కో సూచన ప్రకారం దేశాలు జీడీపీ లో కనీసం 6% విద్యకు ఖర్చు చేయాలి. కానీ భారతదేశంలో ఇది 3% చుట్టూ మాత్రమే ఉంది. ఉచిత విద్యకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయ నియామకాలు, పాఠ్యపుస్తకాలు అందించడానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్ల నాణ్యత తగ్గుతుంది. ఇటీవలి దశాబ్దాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు విస్తరించాయి. ప్రభుత్వం ఈ రంగంపై ఆధారపడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఆసక్తి కోల్పోయింది. ఫలితంగా ఉచిత విద్య అనేది నామమాత్రం అవుతుంది. పేదలకు అందుతున్న విద్యా నాణ్యత మరియు మధ్యతరగతి, ధనిక వర్గాల విద్య మధ్య అంతరం పెరుగుతోంది.విద్యా పథకాలకు కేటాయించిన నిధులు మధ్యస్థాయి నిర్వాహక వ్యవస్థలో దుర్వినియోగం అవుతున్నాయి. పాఠశాల భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, పాఠ్యపుస్తకాల సరఫరా వంటి పనుల్లో అవినీతి కారణంగా నాణ్యత తగ్గిపోతుంది.దళితులు, ఆదివాసీలు, బీసీలు, మైనారిటీ పిల్లలకు విద్యలో సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. ఈ వర్గాల పిల్లలు తరచుగా పాఠశాల విడిచి శ్రమలో చేరుతారు. ఉచిత విద్యను అమలు చేసే విధానాల్లో కుల, ఆర్థిక, లింగ అసమానతలను తగ్గించే చర్యలు బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్య ఉన్నా, నాణ్యమైన బోధన లేకపోతే ప్రయోజనం ఉండదు. వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నియామకాలు ఆలస్యం అవుతుండటంతో పాటు, ఉన్న ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇవ్వడంలో లోపం ఉంది.పట్టణ ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతులు కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు సరిగా పనిచేయడం లేదు. పాఠశాలలు దూరంగా ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలు పిల్లలను విద్య దూరం చేస్తున్నాయి.విద్యా సంస్కరణలు దీర్ఘకాలిక ఫలితాలు ఇస్తాయి. కానీ పాలకులు తక్షణ రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తారు. దీని వల్ల ఉచిత విద్యను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సుదీర్ఘ ప్రణాళికలు, సంస్కరణలు జరగవు.

### ఇక అసలు విషయానికి వద్దాం:

విద్య అనేది వ్యక్తిని ఆలోచింపజేసి, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి. కానీ భారత్‌లో విద్యా విధానం తరచూ పాలకుల ఆర్థిక – రాజకీయ అజెండాలకే వంగిపోయింది. స్వాతంత్ర్యం తరువాత మనం సమానత్వం, శిక్షణా అవకాశాల హామీ ఇచ్చినా, వాస్తవం మాత్రం వేరుగా ఉంది. NEP 2020 ఈ విరుద్ధతను మరింతగా పెంచేలా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2020లో ప్రకటించిన జాతీయ విద్యా విధానం, "ప్రపంచ స్థాయి విద్య" అనే శీర్షికతో వచ్చినా, దాని లోతులో భాష, సామాజిక వర్గాల మధ్య అసమానతను మరింత బలపరచే నిబంధనలు ఉన్నాయి. 3–8 సంవత్సరాల పిల్లలకు మాతృభాషలో బోధన తప్పనిసరి చేసినా, ఇది పల్లెల్లో తెలుగు/స్థానిక భాషలో మాత్రమే విద్యను పరిమితం చేస్తుంది. పట్టణాల్లో ఇంగ్లీష్ మీడియం కొనసాగుతూనే ఉంటుంది, దీంతో ఉన్నత చదువుల్లో ఇంగ్లీష్ ఆధిపత్యం కారణంగా గ్రామీణ విద్యార్థులు వెనుకబడి పోతారు.

వయస్సు దశల విభజన – 5౦3౦3౦4 పద్ధతిలో బోధన నిర్మాణం మార్పు మంచి ఆలోచనలా కనిపించినా, ప్రీ–ప్రైమరీ దశలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లేమి వల్ల ఈ దశలోనే వెనుకబడే ప్రమాదం ఎక్కువ.NEP 2020లోని మరో ముఖ్యమైన అంశం Multiple Entry-Exit System. ఇది ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకు మధ్యలో చదువు మానేసి తర్వాత కొనసాగించే అవకాశం ఇస్తుందనే పేరు మీద, పేదల చదువు పూర్తికాకుండా ఆగిపోవడానికి దారితీస్తుందని విమర్శ ఉంది.

M.Phil కోర్సులు రద్దు చేయడం, విదేశీ విశ్వవిద్యాలయాలకు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం వంటి నిర్ణయాలు ఉన్నత విద్యలో వాణిజ్యపరమైన ప్రవేశానికి మార్గం సుగమం చేస్తాయి. SC, ST, BC, మైనారిటీలు – వీరి కోసం విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మార్గం మాత్రమే కాదు, సమాజంలో సమానత్వం కోసం పోరాటం. కానీ ప్రస్తుత విధానంలో ప్రభుత్వ పాఠశాలల బలహీనత వలన వీరు ప్రైవేట్ విద్యకు వెళ్లే స్థోమత లేక వెనుకబడతారు.

ఉదాహరణకు, తెలంగాణలో 2019–20 నాటికి ప్రైవేట్ పాఠశాలల్లో చేరికలు 56% ఉండగా, గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య నిరంతరం తగ్గుతోంది. NEPలో ఉపాధ్యాయుల శిక్షణపై మాటలున్నా, అమలులో పెద్ద మార్పులు కనిపించడం లేదు. పల్లెల్లో బహుళ తరగతులను ఒకే టీచర్ చూసే పరిస్థితి ఇంకా ఉంది. ఈ లోటును భర్తీ చేయకపోతే, విధానం ఎంత ఆధునికమైనా, ఫలితం రాదు.ఇంగ్లీష్ భాషలో ఉన్నత విద్యకు ప్రాధాన్యం కొనసాగుతుండటంతో, తెలుగు/స్థానిక భాషలోనే 10వ లేదా 12వ తరగతి వరకు చదివినవారు పోటీ పరీక్షల్లో, ఇంటర్వ్యూల్లో వెనుకబడతారు. ఈ వ్యవస్థ అసమానతను కొనసాగిస్తుంది. ప్రైవేట్ రంగం విద్యా రంగంలో పెరిగిపోతున్న ప్రభావం వల్ల, సాధారణ కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. NEP 2020 అమలుతో ప్రైవేట్ – విదేశీ విశ్వవిద్యాలయాల పాత్ర పెరిగితే, విద్య వ్యాపారంగా మారడం మరింత వేగం పుంజుకుంటుంది.ఈ మార్పులు కొనసాగితే, పేద–గ్రామీణ విద్యార్థులు మొదటి దశలోనే వెనుకబడతారు, ఉన్నత విద్యలో ధనిక–పట్టణ వర్గాల ఆధిపత్యం పెరుగుతుంది. దీని ఫలితం – సామాజిక అసమానత మరింత లోతుగా మారుతుంది, ప్రజాస్వామ్యంలో ప్రతినిధిత్వం తగ్గిపోతుంది. విద్య అంటే కేవలం ఉద్యోగానికి అర్హత కాదు, అది సమాజ మార్పుకు ఆయుధం. NEP 2020లోని సానుకూల అంశాలను అమలు చేసే క్రమంలో, భాషా – సామాజిక – ఆర్థిక అసమానతలు పెంచే విధానాలను సరిదిద్దకపోతే, ఇది విముక్తి మార్గం కాదు.. వ్యర్థం చేసిన మార్గమే అవుతుంది. ఇకఉచిత విద్య కేవలం చట్ట పుస్తకాలలో మాత్రమే కాకుండా, వాస్తవ జీవితంలో ప్రతి చిన్నారికి అందాలంటే రాజకీయ సంకల్పం, సరైన బడ్జెట్, అవినీతి రహిత అమలు, మరియు సామాజిక సమానత్వంపై దృష్టి అవసరం. పాలకులు దీన్ని ఓటు సాధనంగా కాకుండా దేశ భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించినప్పుడు మాత్రమే పరిస్థితి మారుతుంది.



మన్నారం నాగరాజు

# కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

## - వైభంగా నిర్వహించేలా ఏర్పాట్లు



**కాణిపాకం,ఆగస్ట్12( వెలుతురు):**

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.

# అంటువ్యాధులకు తోడు జ్వరాలు

## - భయంతో ఆస్పత్రులకు పరుగు



**ఏలూరు,ఆగస్ట్12( వెలుతురు):**

వర్షాల సీజన్ కావడంతో ప్రజలకు అంటువ్యాధులు తప్పడం లేదు. దీనికితోడు ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజల జ్వరాలతో బాధపడుతున్నారు. వైరల్ ఫీవర్‌తో పాటు మలేరియా కూడా విజృంభిస్తోంది. నిగత కొద్దిరోజుల నుంచి అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే ఉంటున్నాయి. జ్వరాలు జనాన్ని భయానికి గురిచేస్తున్నాయి. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విభృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణంలో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ధి చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాలకు తోడుగా దగ్గు, జలుబు కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. వరద ప్రాంతంతో పాటు పలు గ్రామాల్లో దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతున్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నా యంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## - హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

**హైదరాబాద్,ఆగస్ట్12( వెలుతురు):**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది.



ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు–సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ లోని కారంచేడు గ్రామంలో రజక కులానికి చెందిన మూగ బాలికపై అగ్రవర్ణాల (కమ్మకులం) దాడిని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది.

**- దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.**

**- బీసీ నేత జాజుల లింగంగౌడ్ డిమాండ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**
ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా పరుచూరు నియోజకవర్గం పరిధిలో కారంచేడు గ్రామంలో ఒక చాకలి (రజక) కుటుంబానికి చెందిన మూగబాలిక ఇంటి ముందు ముగ్గు వేసుకున్నగా ముగ్గుపై అగ్రవర్ణ (కమ్మ) కులానికి చెందిన వ్యక్తి నీళ్లు పోయడం జరిగింది.నోరులేని బాలిక సైగలతో ప్రశ్నించగా వాళ్లు కాళ్లు చేతులతో ఎక్కడబడితే అక్కడ కొట్టడమే కాకుండా ఇనపరాడ్డుతో విచక్షణారహితంగా తలపై దాడి చేశారని,దాడిలో ఆ బాలిక తీవ్రంగా గాయపడగా ఆ బాలికను హాస్పిటల్లో చేర్పించగా తలకు 13 కుట్లు పడ్డాయని ఒక మూగ బాలిక అని కూడా చూడకుండా మానవత్వం మరిచి కొట్టడం హేయమైన చర్య అని దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.బీసీలపై ఇలాంటి దాడులు జరగకుండా బీసీల రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు

## పేద ప్రజల ఆశాజ్యోతి పాలమూరు జిల్లా ముద్దు బిడ్డ ఎర్ర సత్యం (మరాఠీ సత్యనారాయణ)

**- పాలమూరులో తన కాంపౌండ్ ని ప్రజా కోర్టుగా ఏర్పాటు చేసినటువంటి మహానాయకుడు..**

**- కుల మతాలకతీతంగా అన్యాయానికి గురైనటువంటి వారు సత్యమన్న కాంపౌండ్ సందర్శిస్తే న్యాయం చేసి సమస్యలకు పరిష్కారం చూపినటువంటి మహానేత.**

**- ఆయన చెప్పిన న్యాయానికి మాటకు ఎదురులేకుండా ఒంటి చేత్తో పాలమూరు జిల్లాను నడిపించిన మహా నాయకుడు**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**
మాజీ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎర్ర సత్యం 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కొనియాడారు. ప్రజల అభ్యున్నతికి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చివరి క్షణం వరకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. ప్రజల కోసం నిరంతరంగా వారు అన్యాయాలకు గురికాకుండా, వారి ఆకలి తీర్చినటువంటి ప్రజా బాంధవుడు ఎర్ర సత్యం అని వారు తెలియజేశారు. పాలమూరు జిల్లాలో పుట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి ప్రజల సమస్యలు తీర్చినటువంటి ఏకైక నాయకుడు (మరాటి సత్యనారాయణ) ఎర్ర సత్యం అన్న పాలమూరు జిల్లాలో ఎర్ర సత్యం కాంపౌండ్ అంటేనే న్యాయానికి ధర్మానికి పెట్టిన పేరుగా పాలమూరు జిల్లాల ప్రజలందరూ భావించారు, అదే సందర్భంగా ఎవరైతే పేద ప్రజలను పీడించి అన్యాయాలు అక్రమాలు చేసినటువంటి బడా నేతలను ప్రజల సమక్షంలోని ప్రజా బంధువుగా పేరుగాంచిన వ్యక్తి మన ఎర్ర సత్యం అన్న అని వారు అన్నారు... కొంతమంది అగ్రకులాల నాయకులు వారి ఆటలు సాగడం లేదని, న్యాయానికి ధర్మానికి నిక్కచ్చికి పేరు మోసినటువంటి ఎర్ర సత్యం అన్న ను హతమార్చడం వెనుక పెద్ద ఎత్తున కూటమిగా మరి హతమార్చారు.



# అంగరంగ వైభవంగా సూర్యగిరి ఎల్లమ్మ బోనాలు

**- ఘటం ఊరేగింపు నిర్వహించిన సదానంద్, అనిల్ యాదవ్**



**వెలుతురు, తుక్కుగూడ ఆగస్టు 12 :**
మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాలలో గ్రామంలో మంగ ళవారం సూర్యగిరి ఎల్లమ్మ బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరి గాయి. తెలంగా ణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడేలా మహిళలు, ఆడపడు చులు బోనమెత్తి ఊరేగింపు నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్రం న లుమూలల నుండి భక్తులు తరలి వచ్చి అమ్మవారికి నైవేద్యంగా బో నం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సంవత్సరం ఘటం ఊరేగింపు బాధ్యతలు బైకని సదా నంద్ అనిల్ యాదవ్ తీసుకోని పం డగకు కొత్త ఉతేజ్జని తెచ్చి పెట్టారు. బోనాల ఊరేగింపులో డప్పు చప్పు ళ్ల నడుమ యువకు లు, పిల్లల కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బోనా ల సంద ర్భంగా గ్రామంలో పండగ వాతావ రణం నెలకొంది. రంగురంగుల దుస్తులు, ఆలం కారాలు, ప్రత్యేకంగా ప్రతిష్ఠించిన అ మ్మవారి విగ్రహాలు ఊరేగింపు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్య క్రమనికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి, మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజ య్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఐక్యమై ఈ రాజ్యాన్ని కైవసం చేసుకుంటాం

- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ జేఏసీ పిలుపు



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**
మంగళవారం రోజున హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి లో బీసీ,ఎస్సీ,ఎస్టీ , ఆర్ఎం జేఏసీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం జరిగింది. అనంతరం చైర్మన్ డా.,విశారదన్ మహారాజ్ అధ్యక్షతన జరిగిన సభలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టి.చిరంజీవులు గారు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ (బీపిఎఫ్ )చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, వక్తలు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ , మైనార్టీలు ఏకమై ఈ రాజ్యాన్ని కైవసం చేసుకుని మేమే ఏలుతామని ప్రజలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల రేవంత్ రెడ్డి సర్కారుకు చింతా లేదు-శుద్ధి లేదని స్పష్టం చేశారు. బీసీ పొలిటికల్ ఫ్రంట్ (BPF)రాష్ట్ర నాయకులు,గౌడ సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ మాట్లాడుతూ



ఇంతకాలం ఓట్లను అగ్రకులాల వేసి రేషన్ కార్డుల కోసం చిన్నచిన్న సంక్షేమ పథకాలు హాస్టల్ ఫీజులు కే పరిమితమైన లాభీ ఉద్యమాలు నేటి నుండి రాజ్యం వైపు అంతిమ లక్ష్యం విజయం సాధించేంతవరకు ఐక్యపోరాటమే శరణ్యం అన్నారు. బీసీ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దురయ్య గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ ,లలిత, డాక్టర్. అవ్వార వేణు తదితరులు పాల్గొని రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన్నారు

## బీజేపీతోనే గ్రామాలు అభివృద్ధి

**- బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్**



**యాచారం వెలుతురు ఆగస్టు 12:**
మంగళవారం రోజున యాచారం మండలం మల్కిజగూడ గ్రామం ఉన్న రెండు బూత్ లలో బూత్ అధ్యక్షులు సాయి, శివ మరియు మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షులు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం ముఖ్య అతిధులుగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మండల ఎన్నికల కన్వినర్



మేకల యాదగిరి రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ పథకాల వల్ల అన్ని గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణాలు నర్సరీ లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధి కి తొడ్పాడలని అన్నారు, ఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పత్తి రాజు దేవరకొండ ఈశ్వర్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, కార్యదర్శి బన్నే శివ,పల్లపు రవీందర్, చీర రవి, శ్రీకాంత్ వంగూరి సాయి కుమార్, బూర సందీప్ తో పాటు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**
మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, మరియు సీఎం రిలీఫ్ ఫండ్, చెక్కులు అందించడం జరిగింది. ఇందులో హిమాయత్ నగర్ డివిజన్ కి చెందిన ఇద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందాయి.

## హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా ఇన్వెస్టర్ సెరమని వేడుకలు

**హయత్ నగర్ వెలుతురు ఆగస్టు 12:**
విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తుకు పునాది వేసుకోవాలంటూ హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి హయత్ నగర్ లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాలలోని ఇన్వెస్టిట్యూర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకరణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జీఎం. గోపాల్ రెడ్డి , ఏజీఎం. రవీంద్ర బాబు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అంకితభావం, క్రమశిక్షణ పెంపొందించుకోవాలని తద్వారా భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలని వారికి పిలుపునిచ్చారు . ముఖ్యంగా సత్ప్రవర్తనతో ఉన్నతమైన కొత్త ఆలోచనలతో తాము ఎంచుకున్న రంగాలలో పురోగమించాలన్నారు . ఉత్తమమైన నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి , మరియు మానస




గారు , ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని , మహేశ్వరి మరియు మీనా ,కోఆర్డినేటర్ సుజన్ రాథోడ్,దివ్య , ప్రియాంక సాఫ్టిల్స్ రీజనల్ హెడ్ జోజి రెడ్డి ,అకడమిక్ డీన్స్ ,వైస్ ప్రిన్సిపల్స్ , PET లు బోధన మరియు బోధనేతర సిబ్బంది తో పాటు పేరెంట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుల తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## బడ్జెట్ స్కూల్స్ పరిరక్షణే బిఎస్ఎంఏటి ధ్యేయం

### బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం.

**వెలుతురు, హైదరాబాద్ ఆగస్టు 12 :**

బడ్జెట్ స్కూల్స్ పరిరక్షణే బిఎస్ఎం ఏటి ధ్యేయం అని రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగా ణ రాష్ట్రంలోని బడ్జెట్ స్కూల్స్ మే నేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలం గాణ బి స్మార్ట్ సంఘం నిజామాబా ద్ జిల్లాలో విస్తృతంగా పర్యటన చేసి ఆర్మూరు డివిజన్ నూతన కా ర్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి, బి స్మార్ట్ ట్రెజరర్ శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, రహమద్ షఫీ, దయా కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వర్కింగ్ ప్రెసి డెంట్ జలంధర్ రెడ్డి హాజరై నూతన కమిటీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వ హించి దాదాపు 200 ప్రైవేట్ పాఠశా లలను సభ్య లుగా తీసుకోవడం జరిగిం ది. త్వరలో జిల్లా కమిటీని ప్రకటిస్తామని తె లిపారు. అనంతరం పలువురు వా రు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని,




కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అంది స్తామని చెప్పారు. బడ్జెట్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు లైఫ్ ఇన్సూరెన్స్ విధానాన్ని తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నా రాయణరెడ్డి, కోశాధికారి మేనేజర్ రావు నిజామాబాద్ జిల్లా కోఆర్డి నేటర్ నందురెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## కొమ్మిడి శోభ రెడ్డి ని అరెస్ట్ చేసిన పోలీస్ లు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 12:**
మనం భారత దేశంలో ని ఉన్నామా లేదా పాకిస్తాన్ లోనా కాంగ్రెస్ పార్టీ నిర్వాకం చూడండి శ్రావణ మంగళ వారం సందర్భంగా రోడ్ నెం.12 లో గల పెద్దమ్మ గుడిలో విశేష కుంకుమార్చన, లలితా సహస్ర నామ పఠనం కోసం వెళ్తున్న ప్రతి హిందువును మరియూ వెళ్తారేమో అని అనుమానం ఉన్న ప్రతీ ఒక్కరిని అక్రమ అరెస్టు చేశారు, ఏమిటి ఈ దారుణం అని కొమ్మిడి శోభ రెడ్డి అన్నారు.



## చిట్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నాయకులు



**చిట్యాల వెలుతురు ఆగస్టు 12:**
సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ జన్మదినం సందర్భంగా చిట్యాల లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి గౌడ్, సూర్యాపేట జిల్లా మహిళా కార్యదర్శి అనంతుల నవ్య శ్రీ గౌడ్, గిల కత్తుల రమేష్ గౌడ్ రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు, పోలేపల్లి వినయ్ కుమార్ గౌడ్, సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మరియు పంతంగి వెంకన్న గౌడ్ మండలాధ్యక్షులు, పొన్నం లక్ష్మయ్య గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుల, కాసుల సత్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి, ఉయ్యాల మల్లేషం పట్టణ అధ్యక్షులు, రేగులగడ్డ నరసింహా గౌడ్ చిట్యాల పట్టణ గౌడ సంఘం నాయకులు, మునుకుంట్ల శ్రీనివాసులు గౌడ్, కూనూరు శంకర్ గౌడ్, మాధగోని రమేష్ గౌడ్, నకరికంటి నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

### - తహసిల్దార్ నరేష్.





**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 12:** మండల వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ చంద నరేష్ ప్రజలకు సూచించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున జిల్లా వ్యాప్తంగా 72గం.ల పాటు అతి భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపిన దృష్ట్యా ఎవరు ఇళ్ల నుండి బయటికి వెళ్ళొద్దన్నారు.అత్యవసర పనులు ఉంటే తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.వ్యవసాయ భావన వద్ద, గృహాల వద్ద కరెంటు పట్ల జాగరువు కథతో వ్యవహరించాలని కోరారు.

## అనిశెట్టి రజిత మృతికి కెసిఆర్ సంతాపం



**హైదరాబాద్,ఆగస్ట్ 12(వెలుతురు):** ప్రముఖ కవయిత్రి, అభ్యుదయ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ సాహితీవేత్త అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, పీడిత వర్గాల పట్ల సామాజిక బాధ్యతతో కూడిన సాహిత్యాన్ని అందించిన వరంగల్ బిడ్డ అనిశెట్టి రజిత మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. తెలంగాణ గొప్ప ప్రజాస్వామిక సాహితీవేత్తను కోల్పోయిందన్నారు. వారి అకాల మరణంతో శోకతప్తులైన బంధు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## శంషాబాద్‌లో ఖరీదైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఖరీదైన గంజాయిని డీఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికురాలి వద్ద నుంచి రూ.13.3 కోట్లు- విలువైన హైడ్రోఫోనిక్ గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహిళను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. గత నెల 30న కూడా బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళ వద్ద రూ.40 కోట్లు- విలువ చేసే హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## 20 న రామన్నపేటలో జరిగే జానపద - సాంస్కృతిక జాతరను జయప్రదం చేయండి

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 12:** ఆగస్టు 20,21 రామన్నపేటలో జరిగే ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి జానపద- వీధి నాటకోత్సవాలు, కళా ప్రదర్శనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నారం గ్రామంలో డప్పు కళాకారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వృత్తి కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సబ్బండ కళారూపాల ప్రదర్శన చేయడం జరుగుతుందన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రామన్నపేటలో గ్రామీణ కళాకారులను జిల్లా వ్యాప్తంగా అనేక మందిని ఏకం చేసి జానపద జాతర నిర్వహించడం జరుగుతుందని. జానపద వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ కళాకారులకు కనీసం గుర్తింపు లేదని వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను అందించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వస్తున్న పాశ్చాత్య విష సంస్కృతి మూలంగా గ్రామీణ కళలు పట్టుతప్పుతున్నాయని. విష సంస్కృతి నేటి యువత మెదళ్ళను కబలిస్తుందని వాపోయారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఎన్నారం డప్పు కళాకారుల నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రామ అధ్యక్షులుగా దేశపాక నరేష్, కార్యదర్శిగా దేశపాక ప్రవీణ్, ఉపాధ్యక్షులు బిక్షం సహాయ కార్యదర్శిగా గణేష్, మొత్తం 25 మందితో గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి గంటెపాక శ్రీకృష్ణ, మండల నాయకులు తుర్కపల్లి నరేష్, మజ్జూరి సాయికుమార్, బూడిద ఆదిత్య మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఓటర్ చోరీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

### - సిపిఎం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 12:** బీహార్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ అక్రమంగా లక్షలాది ఓట్లను తొలగించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర సమస్థ అనే విషయాన్ని విస్మరించిన భారత ఎన్నికల సంఘం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని ఏ పార్టీకి అనుబంధంగా పని చేయొద్దని బీహార్లో కేంద్ర ఎన్నికల సంఘం చేసిన పని దేశంలో రాజ్యాంగ సంస్థలు నిర్వీర్యం అయినాయి. అనడానికి సంకేతం అని వారన్నారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఓటు ఆయుధమని అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జులై 27న ఎన్నికల కమిషన్ విడుదల చేసిన పత్రిక ప్రకటనల మేరకు 7.24 కోట్ల ఎన్యుమరేషన్ ఈ నమోదు పత్రాలు సేకరించబడి రిజిస్టర్ లో పేర్లు ఉండగా. 2025 జూన్ 24న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభించిన రోజున రాష్ట్ర ఓటర్ల జాబితాలో 7.89 కోట్ల ఓట్లు ఉన్నాయనిన్నారు. ప్రస్తుతం ఓటర్ల సంఖ్య 7.24 కోట్ల అని చెబుతున్నారని 65.6 లక్షల ఓట్లు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇంత మంది శాశ్వతంగా వలసపోయారని ఎలా నిర్ధారణకు వచ్చారని ఎన్నికల కమిషన్ను ప్రశ్నించారు. ఈ వ్యవహారం చూస్తుంటే ఎన్నికల సంఘం బిజెపికి అనుబంధ సంస్థగా పనిచేస్తూ దేశంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక పోషిస్తుందని వారు అన్నారు. బీహార్ రాష్ట్రంలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలలో 0 ఇంటి నెంబర్లతో 2.92లక్షల ఓటర్లు ఉన్నారనిన్నారు. బిజెపి దేశంలో అధికారంలోకి రావడానికి ఇలాంటి తప్పుడు పద్ధతులను అవలంబిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, నాయకులు బావండ్లపల్లి బాలరాజు,నాగటి ఉపేందర్, గొరిగే సోములు, మునికుంట్ల లెనిన్,గంటపాక శివకుమార్, శానగొండ రామచంద్రం, ఆముద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, గాదెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముప్పారంలో రేషన్ కార్డు పత్రాలు పంపిణీ



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 12:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లో మంగళవారం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ కార్డు పత్రాలు పంపిణీ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ హాజరై పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు కాలేరు శివాజీ,మాజీ ఎంపిటిసి కదిరే జగన్,మండల నాయకులు ఏర్పుల నరసింహం,పిట్టల నరేష్,సుధాకర్ రెడ్డి,గుర్రం శివ,వీరేశం,గంగాధర్,పెద్దతండ నాయకులు బానోత్ వీరన్న,బాలు,డీలర్ మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## 16న సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ.

**- మానుకోటకు అశేషంగా తరలి రావాలి**

**- గౌడ యువజన సంఘం అధ్యక్షులు కమలాకర్ గౌడ్**



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 12:** సమసమాజ స్థాపన కోసం గోలకొండ ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం ఈ నెల 16న అశేషంగా తరలి రావాలని గౌడ యువజన సంఘం అధ్యక్షులు గునిగంటి కమలాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. గౌడ సంఘం జిల్లా సలహాదారులు చిర్ర యాకాంతం గౌడ్ అధ్యక్షతన పెరుమాండ్ల గుట్టయ్య,గొల్లపల్లి ప్రభాకర్,బత్తిని అనిల్ అతిథులుగా మంగళవారం నెల్లికుదురులో గౌడల సమావేశం జరిగింది.గౌడ యువజన సంఘం జిల్లా సలహాదారులు గండి వీరేందర్ గౌడ్,మండ విక్రమ్ గౌడ్,గంధసిరి వేణు గౌడ్,గుదే వీరన్న గౌడ్ లు ఈ మేరకు విగ్రహఆవిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం కమలాకర్ గౌడ్ మాట్లాడుతూ.. విగ్రహావిష్కరణ సందర్భంగా ఆత్మ గౌరవం ప్రతిభంభించేలా ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు.కార్యక్రమంలో గౌడ ప్రముఖులు పాల్గొన్నారు.

## గౌడ యువజన సంఘం మండల కమిటి అధ్యక్షులుగా మద్దెల సుధాకర్ గౌడ్.





**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 12** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల గౌడ యువజన సంఘం మండల కమిటీని మంగళవారం సంఘం జిల్లా నేతల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా చిన్న నాగారం గ్రామానికి చెందిన మద్దె లసుధాకర్ గౌడ్,గౌరవాధ్యక్షులుగా ఇనుగుర్తికి చెందిన కూటి కంటి మధు గౌడ్, ఉపాధ్యక్షులుగా బుర్ర సందీప్, గాడి పెల్లి రాజు,ప్రధాన కార్యదర్శి జనగం సందీప్, కోశాధికారి బైరు వేణు లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ..గౌడల సమస్యలపై కమిటీతో కలిసి పెద్దల సూచనల మేరకు పోరాడుతానన్నారు.తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గునిగంటి కమలాకర్ గౌడ్,చిర్ర యాకాంతంగా గౌడ్,బైరు శ్రీనివాస్ గౌడ్,గడ్డం వీరేందర్,గుదే వీరన్న బండి దీపక్,బైరు వినయ్,వడపల్లి సందీప్,బత్తిని శ్రీధర్,మండవిక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లికుదురు గౌడ సంఘం మండల కమిటి.




**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 12:** గౌడ యువజన సంఘం మండల కమిటీని నెల్లికుదురులో సంఘం గౌరవాధ్యక్షులు నలమాస సాయి గౌడ్,జిల్లా అధ్యక్షులు బండిదీపక్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా పెరుమాండ్ల శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కోటగిరి రమేష్, గౌరవాధ్యక్షులు గుదె యుగంధర్,జిల్లా కమిటీ సభ్యులు పెరుమాండ్ల సాగర్,ఉపాధ్యక్షులు బొల్లెపల్లి సతీష్,తాళ్ళ ప్రశాంత్,కార్యదర్శి పెరుమాండ్ల క్రాంతి,చిర్ర లింగమూర్తి,పల్లె కిరణ్,కోశాధికారి నలమాస అశోక్,కార్యవర్గ సభ్యులు గుదే రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గౌడ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తూప్రాన్ పురపాలకలో వన మహోత్సవం



**మెదక్ జిల్లా (వెలుతురు న్యూస్) ఆగస్టు-12:-** మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ పురపాలక సంఘానికి 50వేల మొక్కల టార్గెట్ ఇవ్వగా వాటిలో భాగంగా ఇంటింటికి 6 మొక్కల చొప్పున 1వ వార్డు,హైదర్గూడా 12వ వార్డు లో చెట్లను పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్,సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నె భాస్కర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు,ఒకటవ వార్డ్ ఆఫీసర్ రవిశంకర్ రెడ్డి,నరేష్ బిల్ కలెక్టర్లు భూపతిరెడ్డి,ప్రశాంత్,జవాన్లు ఇర్ఫాన్ వినోద్ అశోక్ విష్ణు అంగన్వాడి టీచర్ సుకన్య, మెప్మా ఆర్పిలు గ్రామ ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# లీడర్ అంటే కేవలం రాజకీయమే కాదు అభివృద్ధి కూడా

- అభివృద్ధి జరుగుతుందనే ఆశతోనే మనల్ని ప్రజలు గెలిపిస్తున్నారు
- స్థానిక నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలంటూ పిలుపు
- అన్ని ప్రభుత్వమే చేయాలంటే అవ్వదు, సామాజిక స్పృహతో ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
- వసతి గృహాలను తనిఖీ చేసినప్పుడు కడుపు తరుక్కుపోతుంది
- మన గ్రామం మన మండలం మన నియోజకవర్గం మనమందరం అభివృద్ధిలో పాలు పంచుకోవాలనే ఆలోచనకు అంకురార్పణ
- 43 క్లస్టర్ పాఠశాలల అభివృద్ధికి, 17 రెసిడెన్షియల్ వసతి గృహాల అభివృద్ధి కోసం స్థానిక నాయకులతో కమిటీలు
- నియోజకవర్గ అభివృద్ధిపై నియోజకవర్గ ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి




**మునుగోడు వెలుతురు ఆగస్టు 12:** కింది స్థాయి నుండి పై స్థాయి వరకు రాజకీయాలలో ఉండే ప్రతి నాయకుడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మంగళవారం రోజున మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు... ఇటీవల ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ వసతిగృహాల సమస్యలపై పలుమార్లు ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఎన్నో సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు అధికారులు.. వెంటనే తన వ్యక్తిగత ఇంజనీరింగ్ విభాగాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 17 రెసిడెన్షియల్ పాఠశాల వసతి గృహాలలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో నివేదిక సమర్పించాలని ఆదేశించారు... గత వారం రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న సమస్యల నివేదికను గౌరవ ఎమ్మెల్యే గారికి సమర్పించారు వ్యక్తిగత ఇంజనీర్లు... నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఒకటే చేస్తే సరిపోదని నాయకులందరూ అభివృద్ధిలో భాగస్వామం కావాలని అభివృద్ధి కోసం ఎలా నిధులు సమీకరించాలనే దానిపై చర్చించారు.. నా మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో నిధులు కేటాయిస్తూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని మర్రిగూడ లోని కస్తూరిబా బాలిక పాఠశాలలో మదనపు తరగతి గదులు కాంపౌండ్ వాల్, అదనపు బాత్రూంలు టాయిలెట్స్, నూతన డ్రైనేజీ సిస్టం లాంటి మౌలిక వసతులను కల్పిస్తున్నాన ని... సంపాదన ఎక్కువగా ఉన్న నాయకులు కూడా తమ వంతుగా నిధులు ఇచ్చి అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు వివిధ దేశాలకు వెళ్లి అభివృద్ధి అయిన ఈ ప్రాంతానికి చెందిన ఎన్నారైల ద్వారా కూడా నిధులు సమీకరించాలని సూచించారు... నియోజకవర్గ అభివృద్ధిపై నాయకుల అభిప్రాయాలు ఆలోచనలు సూచనలు తీసుకున్నారు.. ఈ సమావేశంలో మన గ్రామం మన మండలం మన నియోజకవర్గం, మనమందరం అభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఆలోచనకు అంకురార్పణ జరిగింది, సమావేశంలోని పలువురు ముఖ్య నాయకులు లక్షల రూపాయలు అభివృద్ధి కోసం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పాత రోజులు వేరు నేటి సమాజం వేరని, మనం చేసే ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని అభివృద్ధి చేసిన వారికే రాజకీయాలలో కొనసాగే పరిస్థితి ఉందని అందుకే ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో నియోజకవర్గ అభివృద్ధిలో పాల్పంచుకోవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు...



## పేటలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్




**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 12 :**
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ వద్ద పెద్దమ్మ గుడి కూల్చివేతను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆలయం వద్ద కుంకుమార్చన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడంతో మంగళవారం పేట నుండి బిజెపి నాయకులు తరలి వెళ్తుండడంతో పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. హైదరాబాద్ తరలి వెళ్తున్న మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. బిజెపి మండల పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. మండల బిజెపి నాయకులు సుధాకర్ అనిల్. కృష్ణ తదితర బిజెపి నాయకులు పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు..

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- బీజేవైఎమ్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ పలు సూచనలు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 12:**



గత మూడు రోజులుగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు అత్యవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావొద్దని, ముఖ్యంగా జంతువుల కాపరులు అడవులకు వెళ్ళినప్పుడు వర్షం నుంచి రక్షణ పొందేందుకు గొడుగు లేదా ఇతర పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని బీజేవైఎమ్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ కోరారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గం ప్రజలకు పలు సూచనలు చేశారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తూ, రాబోయే రోజుల్లో కూడా భారీ వర్షల నేపథ్యంలో ప్రభుత్వ అధికారుల సూచన మేరకు ప్రజలు ముందుకు సాగాలని, ఇళ్లల్లో కరెంట్ హీటర్, ఇతర పరికరాల వినియోగంలో జాగ్రత్తలు వహించాలని అన్నారు. భారీ ప్రవహాల వల్ల చెరువులు, వాగులు, వంకలు పూర్తిగా నిడిపోయాయని, వర్షాల నేపథ్యంలో ఎవరు కూడా అటు వైపు వెళ్ళొద్దని సూచించారు. ముఖ్యంగా రైతులు మోటార్ల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ మాత్రం వైర్లు నీటికి ఆనుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఏవైనా విద్యుత్ సమస్యలు ఉంటే స్థానిక లైన్ మెన్ ల దృష్టికి తీసుకెళ్తే వారు పరిష్కరిస్తారని అన్నారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖ నిత్యం ప్రజలకు బయటికి రావొద్దని సూచనాలు జారీ చేస్తున్నందున ప్రజలు అధికారుల సూచనలను పాటించాలని నరేష్ పాటిల్ కోరారు.


## బీజేపీ, హిందుత్వ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం దారుణం

- బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్...



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 12:**
రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేసిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి లో జరుగు కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్తున్న బీజేపీ, హిందుత్వ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం దారుణం అని బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ఆరోపంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కు ఉన్న సెక్యులర్ విధానాలకు ఇది నిదర్శనం అని అన్నారు. మజ్లిస్ పార్టీ అసదుద్దీన్ ఓ వై సి కి సంబదించిన కాలేజ్ ను ముట్టుకోవడానికి కూడా దమ్ము లేని ప్రభుత్వం మందిరాలను కూల్చడం వారి మైనారిటీ సంతూష్టికరణ విధానాన్ని హిందూ సమాజం గమనిస్తుందని తగిన సమయంలో వారికి బుద్ది చెపుతారని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మైనార్టీ ఓట్ల కోసం సుమారు 70 సంవత్సరాలు గా ఉన్న పెద్దమ్మ గుడిని ధ్వంసం చేసిన చోటే మందిర నిర్మాణం చేసేదాక హిదూ సంఘాలు ఉద్యమం నిర్వహిస్తారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో సోమా అనిల్ నరేష్ పాటిల్ బస్వరాజ్ తదితరులు ఉన్నారు.

## నారింజ ప్రాజెక్టను పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 12:**
ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు కారణంగా నిండు కుండల మారిన సంగారెడ్డి జిల్లా కొత్తూరు బి లోగల నారింజ ప్రాజెక్టును జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సందర్శించి పరిశీలించారు. . ఈ సందర్భంగా వారు నీటి ప్రవాహాన్ని , కెపాసిటీ నీటి విడుదల ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వారితోపాటు మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహియుద్దీన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, యువ నాయకులు ముర్తుజా, దీపక్ తదితరులు ఉన్నారు.



# అక్రమ వెంచర్, నాళాల మూసి వేతతతో చెరువును తలపిస్తున్న రోడ్లు

**- తక్షణమే సంబధిత అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్...**

**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 13:**
రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాళాలు మూసివేస్తూ అక్రమంగా వేసిన వెంచర్ వల్ల ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని అల్గోల్, భరత్ నగర్ రోడ్డు గత మూడు రోజుల నుంచి కురిసిన వర్షానికి పూర్తిగా జలమయం అయ్యాయని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఆటోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....అల్గోల్, భరత్ నగర్ రోడ్లపై వాహనాలు నడవలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ వ్యాపారుల అక్రమ వెంచర్ ల వల్ల నీటి ప్రవాహానికి వాగుకు కల్వర్టు కు అడ్డంగా గోడ కట్టారని ఎన్నో సార్లు చెప్పిన దీన్ని అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతోనే ఈ విదంగా అక్రమ వెంచర్ లు వెలుస్తున్నాయని అన్నారు.



ఇటువంటి పరిస్థితి వస్తుందని గతంలోనే పత్రికా ముఖంగా ప్రజలకు అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు పూర్తిగా తెలుసుకొని సురక్షితమైన వెంచర్ లను ఎన్నుకొని ప్లాట్లు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోజు ఈ విధంగా ఈ రోడ్డు పూర్తిగా జలమయం అయిందంటే ఇది పూర్తిగా అధికారుల నిరక్షమే అని వారన్నారు. ఈ పరిస్థితికి కారణమైన ఇరిగేషన్, ఆర్%ఁ%బి అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొవాలని వై నరోత్తమ్ డిమాండ్ చేశారు.

## ఎర్ర సత్యం అణచివేత నుంచి ఆవిర్భవించిన అగ్ని పర్వతం

**- ఎర్ర సత్యం విగ్రహాన్ని పెబ్బేరులో ఏర్పాటు చేస్తాం**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి జిల్లా వెలుతురు ఆగష్టు 12:**
స్వర్గీయ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అణచివేత నుంచి ఆవిర్భవించిన అగ్నిపర్వతం అని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకి అన్యాయం జరిగితే సత్యం అన్న వెంటనే



స్పందించి న్యాయం చేసేవారని, ప్రజలే కుటుంబంగా భావించి, జీవితం మొత్తం పేదల కోసమే పనిచేశారని కొనియాడారు. బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో ఎర్ర సత్యం గారి విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సత్యమన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు, యశ్వంత్,జనార్ధన్ గౌడ్, రాజు గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నరకప్రాయంగా కొల్లాపూర్ రోడ్డు

**- రెండేళ్లుగా నత్తనడకన సాగుతున్న పనులు**

**- త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే ఆందోళనలు ఉధృతం**

**- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి జిల్లా వెలుతురు ఆగష్టు 12:**
రెండేళ్లు గడుస్తున్నా వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో చెలిమిల్ల గ్రామ





శివారులోని కొల్లాపూర్ ప్రధాన రహదారి ప్రయాణికులు, వాహన చోదకులకు నరకప్రాయంగా మారిందని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్ల శివారులో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన జేఏసీ బృందంతో కలిసి పరిశీలించి, సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణ పనులను ఆగడానికి గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు వర్షాకాలాలు వచ్చిపోతున్నా చెలిమిల్ల శివారులో వాగుపై రూ.7.50 కోట్లతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. కొల్లాపూర్ నుంచి కర్నూలు వెళ్లాలంటే ఉన్న ఒకే ఒక్క ప్రధాన రహదారి ఇదేనని, అలాంటి దీనిని అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. దాదాపు 50 గ్రామాల ప్రజలు, పెబ్బేరు, ఇతర దూరప్రాంతాలకు వెళ్లే ఎంతో మంది స్టూడెంట్స్ ఈ రహదారి మీదుగానే ప్రాణాలు అరచేత పెట్టుకొని ప్రయాణిస్తున్నారని, వాగు పొంగితే అవతలి గ్రామాలకు పెబ్బేరుకు రాకపోకలు నిలిచిపోతున్నాయని చెప్పారు. ఇటీవల కొల్లాపూర్లో ఓ మీటింగుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సమయంలో నామమాత్రపు మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారని ఫైర్ అయ్యారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లించి బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు నామినేటెడ్ పోస్టుల భర్తీ

**అమరావతి,ఆగస్ట్ 12( వెలుతురు):**
చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలు నామినే-టె-డ్ పదవులను భర్తీ చేసింది. అందుకు సంబంధించిన కీలక ఆదేశాలను ప్రభుత్వం మంగళవారం జారీ చేసింది. అందులో భాగంగా 31 నామినేటెడ్ పదవులకు నేతల పేర్లను ఖరారు చేసింది. అయితే వీటిని కుల సమీకరణలో భాగంగా ఎంపిక చేశారు. ఆ జాబితాలో ఓసీ: 6, బీసీలు: 18, ఎస్సీలు: 4, ఎస్టీ: 1, మైనార్టీలు: 2 కేటాయించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది.

# జహీరాబాద్ పోలీసుల ముమ్మర తనిఖీలు





**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 12:**
హైదరాబాద్ లోని చందానగర్ ఖజానా జ్యువెలరీ చోరీ ఘటనతో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పోలీసులు అలెర్ట్ అయ్యారు. నిందితుల కోసం జహీరాబాద్ డీస్పీ సైదా నాయక్ నేతృత్వంలో పట్టణ సిఐ శివ లింగం, పట్టణ ఎస్ఐ వినయ కుమార్, ప్రత్యేక బృందాలతో ముంబై జాతీయ రహదారి 65 ప్రధాన కూడళ్లలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక వైపు వెళ్లే కార్లు, ప్రయివేటు, ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనాలను పోలీసులు పక్కడబందిగా తనిఖీ చేశారు. నిందితులు ద్విచక్ర వాహనాలపై ఉన్నట్లు సిసి టీవీ ఫోటేజ్ లో దృశ్యాలు నమోదైయ్యాయి.

## రోడ్లు ఇలా..వెళ్లేదెలా..?

**- అధ్వానంగా మారిన శ్రీరామ్ నగర్ రోడ్డు**

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

**- బీటి రోడ్డు సరే రోడ్డు మరమ్మతులైన చేయండి...**



**వెలుతురు, కల్వకుర్తి ఆగస్టు12 :**
కల్వకుర్తి మండలం లోని శ్రీరామ్ నగర్ కి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. మండల కేంద్రం నుంచి సుమారు ఐదుకిలో మీటర్ల దూరంలో శ్రీరామ్ నగర్ అనే చిన్న పల్లె ఉంది. ఇదివరకే బీటీరో డ్డు మంజూరైన ఈ గ్రామానికి ఇప్ప టి వరకూ ఎలాంటి పనులు చెప్ప డంతో చిన్న పాటి వర్షానికే గుంత లమయంగా మారి చెరువులగా మారుతున్నాయి. ఎంత జాగ్రత్తగా వాహనం నడిపినా గోతిలో పడి దవాఖాన పాలవుతున్నామని స్థా నికులు ఆరోపిస్తున్నారు. వివిధ పనుల నిమిత్తం తర్నికల్ కి వెళ్ళా లన్నా వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుకున్నా రు.అంతేకాకుండా గత వారం రోజు లుగా కురుస్తున్న వర్షాలకు ఈ రోడ్డు పై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి ఉండడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికా రులు, నాయకులు తక్షణమే స్పందించి వెంటనే రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లోక్‌సభను రద్దుచేసి.. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

**- తృణమూల్ ఎంపి అభిషేక్ బెనర్జీ డిమాండ్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్ 12( వెలుతురు):**
గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు-చేసుకున్నాయని పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తప్పులతో కూడిన ఓటర్ల జాబితాను ఉపయోగించే భాజపా అధికారంలోకి వచ్చింది. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాలు ఇలాగే ఎన్నికయ్యారు. లోక్‌సభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలి. అవసరమైతే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నా. తృణమూల్‌తో పాటు- ప్రతిపక్ష ఎంపీలందరూ అందుకు సిద్ధమే' అని బెనర్జీ పేర్కొన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఓటర్ జాబితాలు సరిగ్గానే ఉన్నాయని.. బెంగాల్, బిహార్‌లో మాత్రమే తప్పుగా ఉన్నాయని ఈసీ ఎలా చెబుతుందని ప్రశ్నించారు. బిహార్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగితే భాజపా ఓడిపోతుందని వ్యాఖ్యానించారు. ఎస్‌ఐఆర్‌ను నిర్వహించాలనుకుంటే ముందుగా లోక్‌సభను రద్దు చేయాలన్నారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్‌ఐఆర్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయనేందుకు విపక్షాలు ఆధారాలు కూడా చూపించాయన్నారు. ఎన్నికల సంఘాన్ని భాజపా ఎందుకు వెనకేసుకొస్తోందని ప్రశ్నించారు. భాజపా, కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కయి ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్నారు. 'ప్రజాస్వామ్యం వినాశనమైంది' పేరుతో ఇండియా కూటమి నేతలకు ఆయన ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. ఓటు- చోరీకి వ్యతిరేకంగా ఒక వెబ్‌పేజీని ప్రారంభించి, అవకతవకలు గుర్తిస్తే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా సోమవారం విపక్షం నిరసన ర్యాలీ నిర్వహించింది. దీన్ని అడ్డుకున్న దిల్లీ పోలీసులు ఎంపీలను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత వారిని విడుదల చేశారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయండి.

**- హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం ల ను సక్సెస్ చేయండి..**

**- మండల కార్యాలయాలన్నీ ఒకే చోట ఏర్పాటు చేయండి...**

**- కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి**



**కొత్తపల్లి రూరల్ వెలుతురు ఆగస్టు 12:**



ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని కొత్తపల్లి బిజెపి మండలాధ్యక్షుడు కుంట తిరుపతి పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ సూచన మేరకు కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ఖాజీపూర్ చౌరస్తా నుండి బావుపేట గ్రామంలోని అంగడి బజార్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించి, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తించాలని సూచించారు. 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఈరోజు నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చినాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు . ప్రోగ్రాంలో భాగంగా మండల సమస్యలపై కుంట తిరుపతి మాట్లాడారు. అలాగే కొత్తపల్లి మండల ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ ఒకే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ , రమేష్ , కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, వేముల అనిల్ కుమార్ ,సోమినేని కర్ణాకర్, గుడిసెల రంజిత్, కుమార్ ,పోర్తి అనిల్ ,బోనాల నరేష్ ,కడారి శ్రీనివాస్ ,ఇల్లందు ఆనంద్, బైరెడ్డి వంశీ, మెరుగు మల్లేశం , బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# రెండేళ్లయినా ఒక్క గుంత పూడ్చలే

**- కోమటిరెడ్డి కాదు ..కోతల రెడ్డి**

**- మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మెదడుకు నాలుకకు కనెక్షన్ కట్ అయ్యి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ వేముల ప్రశాంత్‌రెడ్డి ఘాటు-వ్యాఖ్యలు చేశారు. గత రెండు సంవత్సరాలలో ఆర్ అండ్ బి మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొత్తగా ఒక గుంత పూడిచింది లేదు, ఒక్క ఇటు-క పెర్చింది లేదని విమర్శించారు. ఉట్టి మాటలు పిచ్చి వాగుడు తప్పిస్తే వెంకట్‌రెడ్డికి విషయంపై అవగాహన లేదని, కోమటిరెడ్డి కోతల రెడ్డిగా మారాడని విమర్శించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విలేఖరులతో ఇష్టాగోష్ఠిలో చేసిన వ్యాఖ్యలపై వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటు-గా స్పందించారు. దుబాయ్ పోయి బోటు-లో షికార్లు చేయడం, ఎస్ఎల్‌బిసి పేరు మీద అమెరికా పోయి పార్టీలు చేసుకోవడం తప్ప వెంకటరెడ్డి ఈ రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏమి లేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్ఎల్‌బిసి కోమటిరెడ్డి తెలివి తక్కువ తనం వల్లే కూలిందని, ఇప్పటికీ చనిపోయిన వారి శవాలు కూడా బయటకు తీయలేని అసమర్థుడు అంటూ ఘాటు- విమర్శలు చేశారు. ఉప్పల్ - నారపల్లి ఫ్లై ఓవర్ పని కేంద్రం పరిధిలోని అనే జ్ఞానం కూడా వెంకట్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఇప్పటికీ ఉప్పల్ ÷-లఫై ఓవర్ పని పూర్తి కాలేదని ప్రశ్నించారు. రీజనల్ రింగ్ రోడ్డు పనులు ఇంకా మొదలు కాలేదని అన్నారు. ఉత్తర భాగం రీజనల్ రింగ్ రోడ్డు ఆర్‌ఆర్‌ఆర్ పనులకు సంవత్సరం క్రితం -టె-ండర్లు పిలిచారని, నెల రోజుల్లోనే పనులు మొదలవుతాయని ఆయనే స్వయంగా అన్నారని, అయినా ఇప్పటికీ పనులు మొదలు కాలేదని, దీనికి వెంకట్‌రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. దక్షిణ భాగం ఆర్‌ఆర్‌ఆర్ విషయంలోనైతే ఇప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. ఈ విషయాలు అసెంబ్లీ సాక్షిగా ఇదివరకే తాను చెప్పానని, వెంకట్‌రెడ్డి మరిచిపోతే రికార్డులు తెప్పించి చూసుకోవాలని సూచించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం చేత కాకపోతే,మంత్రి పదవి నుండి తప్పుకోవాలని అన్నారు. ఇంకోసారి కెసిఆర్ మీద ఇష్టమొచ్చినట్టు- మాట్లాడితే నల్గొండ ప్రజలే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని పిచ్చాసుపత్రికి పంపిస్తారని పేర్కొన్నారు.

# గిరిజనుల సమస్యలు చట్ట ప్రకారం శాశ్వత పరిష్కారానికి చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12**

గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గిరిజనుల సమస్యలపై జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, డి.సి.పి. ఎ.భాస్కర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్పాండే లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ







గిరిజనుల సమస్యల శాశ్వత పరిష్కారానికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. చట్టం ప్రకారం 2005 కంటే ముందు నుండి పోడు భూములు సాగు చేస్తున్న అర్హులైన గిరిజనులకు పట్టాలు అందించి జీవనాధారం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది గిరిజనులు ప్రస్తుత కాలంలో అటవీ భూమిని ఆక్రమించి పోడు వ్యవసాయ సాగు చేస్తూ పట్టాలు అడగడం జరుగుతుందని, షెడ్యూల్డ్ తెగలకు కల్పించిన హక్కుల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ద్వారా ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని, చేపట్టవలసిన చర్యలపై అటవీశాఖ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తుందని తెలిపారు. అర్హులైన గిరిజనులకు అటవీ భూములలో వెదురు సాగు చేసేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, సాగుకు అవసరమైన మొక్కలు, కూలీల ఖర్చులు ప్రభుత్వం అందించి పంటను విక్రయించుకునేందుకు ఆయా సంస్థలతో ఒప్పందాలు చేయించి గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు మెలకువలు అందించి, కూలీల ఖర్చులు, మొక్కలు, సాగునీటిని అందించి పంట దిగుబడిని విక్రయించుకునేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 5 శాతం ఉద్యానవన పంటల సాగు జరుగుతుందని, జిల్లాలోని దేవునిపల్లి గ్రామంలో 150 హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజనులతో మల్బరీ సాగు చేయించడం జరుగుతుందని తెలిపారు. మల్బరీ సాగు సంవత్సరం నుండి సంవత్సరన్నర కాలంలో దిగుబడి వస్తుందని, గిరిజనులు సమన్వయంతో ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని, పంట సాగులో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపామని అన్నారు. పంట ఉత్పత్తి విక్రయించుకునేందుకు గిరిజన కార్పొరేషన్ ద్వారా కనీస మద్దతు ధర నిర్ణయించడం జరుగుతుందని, గిరిజనుల కోసం గోదాం, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కోటపల్లి, వేమనపల్లిలలో మల్బరీ సాగులో ఉత్పత్తితో పాటు దారం తయారు చేసేందుకు గిరిజన రైతులకు శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు

**- ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి**

**- తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12**

రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (డిఐజి) ఐపిఎస్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పర్యవేక్షణలో మంగళవారం రోజున తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలైన బ్లాక్ స్పాట్లను సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తో పాటు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ లు కలిసి సందర్శించారు. అనంతరం జాతీయ రహదారిపై సిబ్బందితో కలిసి వాహన తనికి కార్యక్రమాన్ని చేపట్టి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలపై తమ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటును గురించి, ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను గురించి సంబంధిత అధికారులకు కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో గల గ్రామాల ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలను మాత్రమే దాటాలని, రైతులు వారి యొక్క పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని ఈ సందర్భంగా సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలని ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో మోటార్ బైక్ పై ముగ్గురు వెళ్లారాధన్నారు. వాహనదారులు మద్యం సేవించి నడపరాదని ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఉల్లంఘించిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చాలామంది ప్రయాణికులు రాంగ్ రూట్లో వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నారని అలాంటి తప్పులు చేయకుండా నిబంధనలు పాటించాలన్నారు. అనంతరం నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలకు ,బ్లాక్ స్టిక్కర్, హెల్మెట్ ,రాంగ్ రూట్లో వస్తున్న వాహనాలకు జరిమానా విధించడం జరిగింది . ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ , ఏఎస్ఐ, కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12**



ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, కవ్వాల్ లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలను మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి తో కలిసి సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, హాజరు పట్టికలు, మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ చార్జీలను పెంచి నూతన మెనూ అమలు చేస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంట చేసేవారు శుభ్రత పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరుచుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, బడి వయసు గల పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. జన్నారం ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో జరిగిన డాక్టర్ కలాం స్టార్ట్ అప్ యూత్ అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్....

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 12:**

బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్టాత్మకమైన డాక్టర్ కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ 2024లో బిజెపి మైనార్టీ ఫ్రంట్ ద్వారా స్థాపించిన ఈ అవార్డు భారతదేశ మాజీ రాష్ట్రపతి, క్షిపని మనిషి, దర్శనికులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వారసత్వాన్ని గౌరవించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా యువ ఆవిష్కరణలు, వ్యవస్థాపకులను గుర్తించడానికి , ఆశయాలను ప్రేరేపించడానికి రూపొందించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ కలాం కలలు , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువత పట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా యువత సాధికారత , వ్యవస్థాపక అభివృద్ధిపై పరివర్తన విధానాలకు అనుగుణంగా , వికసిత్ భారత్





లక్ష్యాన్ని సాధించడంలో బలమైన భారతదేశ కోసం కలాం స్టార్టప్ ప్రోగ్రాం ఎంతో దోహదపడుతుందన్నారు. అందులో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల నుండి అర్హత కలిగిన ఎంతోమంది పోటీపడ్డారని , వీటిలో ప్రతిభావంతులైన ముస్లిం సమాజంతో సహా మైనార్టీ ర్గాలకు చెందిన 27 మంది యువకులకు కలాం అవార్డు ప్రధానం జరిగిందని ఆయన తెలిపారు.

**కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన మైనారిటీ మోర్చా నేతలు..**

ఢిల్లీలో జరుగుతున్న కలాం స్టార్టప్ యూత్ అవార్డు ప్రోగ్రాంకు కరీంనగర్ నుండి దేశ రాజధానికి తరలి వెళ్లిన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, ఉపాధ్యక్షులుబషీరుద్దీన్ , కార్యదర్శి బల్బీర్ సింగ్ లు కేంద్రమంత్రి మండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం

**- తెలుగు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన**

**విశాఖపట్టణం,ఆగస్ట్12( వెలుతురు):**
మధ్య బంగాళాఖాంతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. బుధవారం నాటికి ఇది అల్ప పీడనంగా బలపడే అవకాశం ఉంది. ఆరు రోజులపాటు- ఏపీకి విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉంది.. నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. రేపు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి.. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లా రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు తీరం వెంబడి 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయి.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ వెల్లడించింది.. మరోవైపు అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో గత 5-6 రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీగా వానలతో దాదాపుగా అన్ని జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వరదలకు చెరువులు, జలాశయాలు నిండిపోయాయి. మరోవైపు రహదారులపై వరద చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. భారీ వర్షాలకు హైదరాబాద్ నగర వ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రయాణికులు గంటల పాటు- ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. హైదరాబాద్‌లో భారీ వర్షం పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. నగర వాసులకు ఓ సూచన చేశారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మధ్యాహ్నం 3 గంటల్లోగా ఇళ్లకు చేరుకునేలా ఎ÷-లాన్ చూసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ రద్దీని నివారించడానికి సాయంత్రం షిఫ్ట్ ఉన్నవారు ఇంటి నుంచే పని చేసేలా ఎ÷-లాన్ చేసుకోవాలని ఓ ప్రకటన రిలీజ్ చేశారు.

# 150 ఏళ్ల మర్రిచెట్టు నేలమట్టం

**వికారాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):**
సుమారు నూట యాబై ఏళ్ల నాటి పురాతన భారీ మర్రిచెట్టు- నేలమట్టమైంది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోడంగల్ చౌరస్తా సమీపంలో బాలు టిఫీన్ సెంటర్ వద్ద ఈ వృక్షం నెలకు కూకటీ- వేళ్లతో పెకులించి కింద పడింది. గత రెండు రోజులుగా కురుసిన భారీ వర్షాలకు ఈ మర్రి చెట్టు కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వేర్లతో పూర్తిగా పడిపోయిన మర్రి వృక్షాని పరిశీలించారు. ప్రతి రోజు ఈ చెట్టు- కింద బాలు అనే వ్యక్తి టిఫీన్ సెంటర్ నడిపేవాడు. అయితే ఈ రోజు ఉదయం భారీగా వర్షం పడటంతో టిఫీన్ సెంటర్ బంద్ చేశాడు. దీంతో ఎవరికి ఏలాంటి ప్రమాదం జరగలేదు. షాద్‌నగర్ నుంచి పరిగికి వచ్చే రహదారిలో ఈ చెట్టు- పడిపోవడంతో ప్రయాణికులకు ఏలాంటి ప్రమాదాలు జరగలేవు. విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అటు-ఆటూ రెండు స్థంబాలు విరిగి నెలకు వంగిపోయాయి. వెంటనే మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో చెట్టు-ను కొంత సమయం తీసుకుని రంపలతో కట్ చేసి చెట్టు-ను రోడ్డుపై నుంచి తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు దగ్గరుండి వెంటనే స్థంబాలను వైర్లను సరి చేశారు. కొంత రాకపోకలకు అంతరాయం ఎర్పడ్డ తర్వాత ప్రయాణికులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి

**- ఆపాలంటూ హైకోర్టులో పిటిషన్**

**- ప్రభుత్వానికి కోర్టు నోటీసులు**



**హైదరాబాద్,ఆగస్ట్ 12( వెలుతురు):**
గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం సరికాదంటూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు- చేసినట్లు- అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# ఆత్మకూరులో అత్యాధునిక స్పోర్ట్స్ మైదానం

**- స్థల పరిశీలన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**

**మహబూబ్‌నగర్,ఆగస్ట్ 12( వెలుతురు):**
ఆత్మకూర్ మున్సిపాల్టీలలో నూతనంగా నిర్మించనున్న క్రీడా మైదానాలకు రాష్ట్ర స్పోర్ట్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి స్థల పరిశీలన చేశారు. ఆత్మకూర్ మున్సిపాల్టీ పరిదిలో జాతర మైదానం పక్కన అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఒక మినీ స్టేడియం, అదేవిధంగా జాతర మైదానంలో నడక వ్యాయామ దారులకు సౌకర్యాలు అధునీకరించడంతో పాటు పక్కనే ఒక ఇండోర్ స్టేడియం కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. ఈ క్రీడా మైదానాలకు దాదాపు 5 కోట్ల నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని 4 ఎకరాల స్థలాన్ని కేటాయించారని, అదేవిదంగా ఇండోర్ స్టేడియం ఏర్పాటు-కు సైతం స్థలం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూర్‌లో నిర్మించనున్న క్రీడా మైదానాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి స్పోర్ట్ అథారిటికి సమర్పిస్తే నెలరోజుల్లో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియ జేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కొన్ని హంగులతో క్రీడా మైదానాలు పూర్తి అయితే ఆత్మకూర్, అమరచింత మున్సిపాల్టీల రూపు రేఖలు మారిపోయాయని తెలియజేశారు. అనంతరం ఆగస్టు 25న హైదరాబాద్ ఎల్.బి. స్టేడియం టెన్నిస్ క్యాంప్లెక్స్ లో నిర్వహించనున్న సూపర్ స్పెషాలిటి హెల్త్ క్యాంప్ పోస్టరును మంత్రి, స్పోర్ట్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డి, అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

# ప్రజా సంక్షేమంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 12**
రాష్ట్రంలోని ప్రజల సంక్షేమంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర ప్రాంతాల నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ నివేదిక ప్రకారం రానున్న రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు తక్షణ సహాయం, సౌకర్యార్థం ప్రతి జిల్లాలో పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో వర్షాలు, వరదలు, ఘటనల వివరాలు ముందుగా కంట్రోల్ రూమ్కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ తీగలు, స్తంభాలు, వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సేవలు అందించే దిశగా అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రసవ తేదీకి సమీపంలో ఉన్న గర్భిణులను ఆసుపత్రులకు తరలించాలని, అవసరమైన మందులు, అంబులెన్స్ వాహనాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంచాలని, ప్రజల వైద్య అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో వరద నీటి ప్రవాహానికి రోడ్లు దెబ్బతినే ప్రాంతాలను గుర్తించి వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా సూచికలు, ఇతర అప్రమత్తత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల అధికారులను సమన్వయం చేసుకొని వరద నీటి ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, నీటి మట్టం సామర్థ్యం వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పశు సంవర్ధశాఖ ఆధ్వర్యంలో వరద కారణంగా పశువులు మృతి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఒకవేళ పశువులు మృతి చెందినట్లయితే సంబంధిత స్పష్టమైన వివరాలతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో బృంద సభ్యులు అప్రమత్తంగా ఉ ండాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలు, ఆర్మీ, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులలో ఎయిర్ లిఫ్టింగ్కు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పంచాయతీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో పోలీసు శాఖ సమన్వయంతో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రకృతి విపత్తుల కారణంగా మృతి చెందిన వారి బాధితులకు అందించే పరిహారం ప్రక్రియ వేగవంతంగా చేయాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, వాగులు, నదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజా రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అవాస్తవాలతో ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా సమాచార, పౌరసంబంధాల శాఖ ఎప్పటికప్పుడు ప్రజలకు వాస్తవాలు వెలువరించి ప్రజలకు భరోసా కల్పించాలని, రేడియా సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఁవీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం, తక్షణ సహాయం కొరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్లో విద్యుత్, నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల నుండి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్- కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు

**- నాటి పాలకుల దృష్టి లోపం**

**- సమర్థ నాయకత్వ లోపంతో సమస్యలు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్12( వెలుతురు):**
బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు. తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశాలైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్‌క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు చైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్‌క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు. ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

**- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు**

**- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన**



**లాహోర్,ఆగస్ట్12( వెలుతురు):**
నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్దానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మరోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

## గత ఆర్థిక సంవత్సరంలో 2.17 లక్షల ఫేక్ కరెన్సీ స్వాధీనం

**- ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్12( వెలుతురు):**
గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 2.17 లక్షల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు- వేదికగా తాజాగా వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి వీటి సంఖ్య కొద్దిగా తగ్గిందని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. మంత్రి ప్రకటన ప్రకారం, 1,17,722 నకిలీ రూ.500 నోట్లు-, 51,069 నకిలీ100 నోట్లు-, 32,660 ఫేక్ 200 నోట్లను కేంద్రం స్వాధీనం చేసుకుంది. ఇతర డినామినేషన్‌ల ఫేక్ కరెన్సీ నోట్లు- కూడా లభించాయి. ఈ మేరకు మంత్రి లోక్ సభలో లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ఆర్‌బీఐతో కలిసి, నోట్ల భద్రతా ఫీచర్లను తరచుగా సమీక్షిస్తుంటుందని కేంద్ర మంత్రి పంకజ్ పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో నోట్లకు కొత్త భద్రతా ఫీచర్లు జోడిస్తామని తెలిపారు. ఆర్‌బీఐ యాక్ట్ సెక్షన్ 25 ప్రకారం ఈ చర్యలు తీసుకుంటామని వివరించారు. నకిలీ నోట్లకు అడ్డుకట్ట వేసేందుకు ఇది నిరంతరంగా జరిగే పక్రియ అని కూడా వెల్లడించారు. ఇక లోక్ సభ సభ్యులు అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దేశంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల స్థిర ఆస్తులు గత మూడు సంవత్సరాలుగా పెరుగుతున్నాయని అన్నారు. ఫిక్సడ్ అసెట్స్ పెరిగాయని తెలిపారు. ఇక బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు 2021-22 ఆర్థిక సంవత్సరంలో 401 ప్రాజెక్టులను ఆమోదించగా, 2023-24 నాటికి ఈ సంఖ్య 944కి పెరిగిందని మంత్రి అన్నారు. మొత్తం ప్రాజెక్ట్‌ల వ్యయం ...1.4 లక్షల కోట్ల నుండి ...3.9 లక్షల కోట్లకు పెరిగిందని తెలిపారు. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మూలధన వ్యయం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక రంగ సంస్కరణలు, వ్యాపార నిర్వహణ సులభతరం చేయడంపై దృష్టి సారించామని పేర్కొన్నారు.

## విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్

**- కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు**



**హైదరాబాద్,ఆగస్ట్12( వెలుతురు):**
ఎల్బీనగర్‌లో విద్యార్తి గ్రూపుల మధ్య జరిగిన గ్యాంగ్ వార్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

- స్థిరంగా వెండి ధరలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12( వెలుతురు):**
దేశంలో పసిడి మంగళవారం ఉదయం నాటికి స్వల్పంగా తగ్గాయి. పెరిగినప్పుడు వేలల్లో పెంచుతున్న వారు తగ్గించేప్పుడు వందల్లో మమ అనిపిస్తున్నారు.ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 760 తగ్గి రూ. 1,02,420కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.93,890 వద్ద నిలిచింది. వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉండి, ఢిల్లీలో కిలోగ్రాము వెండి రూ.1,16,900 స్థాయిలో ఉంది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి (1 కిలో) రూ. 1,26,900గా నమోదైంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ. 1,26,900గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,26,900గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం రూ. 1,02,270.. 22 క్యారెట్ల బంగారం రూ. 93,740, వెండి రూ.1,16,900గా నమోదైంది. ఈ ధరలు ఢిల్లీతో పోలిస్తే కొన్ని నగరాల్లో స్వల్ప వ్యత్యాసాలను చూపిస్తున్నాయి. వెండి ధరలు హైదరాబాద్, విజయవాడ, చెన్నైలలో ఢిల్లీ కంటే ఎక్కువగా ఉన్నాయి. బంగారం ధరలు ఇటీవల ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయిలకు చేరినప్పటికీ, మంగళవారం స్వల్పంగా తగ్గుదల నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్ బలపడటం, పెట్టుబడిదారులలో కొంతమంది లాభాలను బుక్ చేసుకోవడం కారనంగా చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు స్పాట్ గోల్డ్ రేట్లపై ఆధారపడి ఉంటాయి. డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అంచనాలు కూడా ఈ తగ్గుదలకు దోహదపడ్డాయి. భారతదేశంలో శ్రావణమాసం, పండుగ సీజన్ సమీపిస్తున్నప్పటికీ, కొంతమంది కొనుగోలుదారులు ధరలు మరింత తగ్గే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. దీని వల్ల డిమాండ్ తాత్కాలికంగా తగ్గింది. వెండి ధరలు స్థిరంగా ఉండటం దీని పారిశ్రామిక వినియోగం, స్థిరమైన డిమాండ్‌ను సూచిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధరలు ఈ ఏడాది చివరిలో మరింత పెరిగే అవకాశం ఉంది.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**- సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత**

**హైదరాబాద్,ఆగస్ట్12( వెలుతురు):**
సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్‌ఏ టెస్ట్ చేసి సరి




పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎఎ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

## చందానగర్‌లో భారీ దోపిడీ

**- ఖజానా జ్యువెలర్స్‌పై కాల్పులు**

**- బంగారం, వెంటి, నగదు అపహరణ**

**- రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు ముమ్మరం**




**హైదరాబాద్,ఆగస్ట్12( వెలుతురు):**
హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌడ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు- గుర్తించారు. ఈ మేరకు జిల్లా సరిహద్దు పోలీసులను అలర్ట్ చేశారు. కాగా, నిందితులను పట్టుకునేందుకు 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ వెల్లడించారు. కెపిహెచ్‌బిలో దోపిడీకి పాల్పడిన ముఠానే ఖజానా జ్యువెలర్స్‌లోనూ కాల్పులు జరిపి దొంగతనం చేసినట్లు- తెలిపారు. 20 తులాల బంగారం, రూ.3లక్షలను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా, ఖజానా జ్యువెలర్స్‌లో భారీగానే గోల్డ్ చోరీ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఎదురుతిరిగిన సిబ్బందిపై కాల్పులు జరిపారు. ఆరుగురు దుండగులు.. రెండు రౌండ్ల ఫైరింగ్ జరిపారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు.. సిబ్బందిని లాకర్ కీ అడిగారు. వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ- మేనేజర్‌పై కాల్పులు జరిపారు. లోపల బంగారు ఆభరణాలకు సంబంధించిన స్టాల్స్ విరగ్గొట్టి సిబ్బందిపై దాడులకు సైతం పాల్పడ్డారు. నగల దుకాణ సిబ్బంది భయంతో పోలీసులకు కాల్ చేశారు. ఈక్రమంలో అక్కడికి చేరుకున్న పోలీసులను చూసి దుండగులు పారిపోయారు. నిందితుల కోసం పది బృందాలను ఏర్పాటు-చేసి గాలిస్తున్నారు. ఉదయం 10.30 గంటలకు దొంగల ముఠా దుకాణంలో చొరబడిందని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. బంగారు ఆభరణాలు ఉన్న కౌంటర్లను దుండగులు తెరవలేకపోయారని పేర్కొన్నారు. వెండి ఆభరణాలు ఉన్న కౌంటర్లు ధ్వంసం చేసి వెండి వస్తువులు ఎత్తుకెళ్లారని తెలిపారు. వెండి ఎంత ఎత్తుకెళ్లారనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయమైన డిప్యూటీ- మేనేజర్ పరిస్థితి బాగానే ఉందని వివరించారు.

## ఆస్తిని రాయించుకుని తల్లిని గెంటేసిన తనయుడు

**- ఎయిడ్స్ ఉందని ప్రచారంతో చేసిన దుర్మార్గుడు**

**- న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన తల్లి**

**జోగులాంబ గద్వాల,ఆగస్ట్12( వెలుతురు):**
సమాజంలో రోజురోజుకూ దుర్మార్గాలు పెరిగిపోతున్నారు. ఆస్తి కోసం కొందరు దుర్మార్గులు ఎంతకైనా తెగిస్తున్నారు. నవమాసాలు మోసిన కన్న తల్లినే కడతేర్చుతున్నారు. ఇలాంటి ఘటనలు ఇప్పటికే ఎన్నో జరిగాయి. తాజాగా మరో నీచమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆస్తి మొత్తం రాయించుకున్నాక.. కన్న తల్లికి ఎయిడ్స్ ఉందని కొడుకే పుకార్లు పుట్టించి ఇంట్లో నుంచి గెంటేశాడు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో చోటుచేసుకుంది. గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన హుస్సేన్‌బీ (80) పేరిట 8 ఎకరాల భూమి ఉంది. జీవిత కాలం దగ్గరుండి మరీ చూసుకుంటానని చిన్న కుమారుడు ఇస్మాయిల్ ఆమెను ఇంటికి తీసుకెళ్లాడు. కసాయి కుమారుడి మాటలు నమ్మిన హుస్సేన్‌బీ తన పేరుపై ఉన్న భూమిని కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను పేరిట రాయించింది. రామాపురం శివారు, జూలకల్ శివారులోని భూమిని శాంతినగర్ తహసీల్దార్ కార్యాలయంలో గిఫ్ట్ డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. హుస్సేన్‌బీ పేరిట ఉన్న మొత్తం భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక కొడుకు ఇస్మాయిల్, కోడలు సాభేరాభాను ప్లేట్ మార్చారు. కొడుకు తల్లిని వేధించడం మొదలు పెట్టాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని ఎన్నో మాటలు అన్నాడు. చివరకు తల్లికి ఎయిడ్స్ ఉందని ప్రచారం చేసి ఇంటి నుంచి గెంటేశాడు. దాంతో గ్రామంలో ఆమెకు కనీసం ఎవరూ మంచినీరు కూడా ఇవ్వలేదు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె.మోహన్ రావు సాయంతో జిల్లా కలెక్టర్, ఎస్పీలను హుస్సేన్‌బీ ఆశ్రయించారు. తన రెండో కుమారుడు, కోడలు నమ్మించి మోసం చేశారని, తన బాగోగులు చూడటం లేదని, మానసికంగా కృంగదీశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన వద్ద ఉన్న తులం బంగారం, బ్యాంక్ ఖాతాలోని డబ్బు తీసుకున్నారని తెలిపారు. గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి.. మళ్లీ తన పేరున భూమి నమోదు చేయాలని కోరారు. తన ఇంటిలో ఎవరూ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హుస్సేన్‌బీ కోరారు. న్యాయం చేస్తామని కలెక్టర్, ఎస్పీలు ఆమెకు హామీ ఇచ్చారు.

## చెరువులో మునిగి కవల సోదరుల మృతి

**కామారెడ్డి,ఆగస్ట్12(ఆర్ఎన్ఎ):**
స్నానం కోసం చెరువుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు గల్లంతైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటుచేసుకొంది. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని తిమ్మకుపల్లికి చెందిన కవల సోదరులు రామ్, లక్ష్మణ్(13)లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సమీపంలోని చెరువుకు స్నానానికి వెళ్లారు. చెరువు లోతు ఎక్కువగా ఉండటంతో ఈత రాక ఇద్దరూ మునిగిపోయి గల్లంతయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గజ ఈతగాళ్ల సహాయంతో వెతికించడంతో మంగళవారం ఉదయం ఇద్దరు అన్నదమ్ముల మృతదేహాలు బయటపడ్డాయి. కవల సోదరుల మృతితో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకొన్నాయి.

## భారీ వర్షాంతో వరంగల్ అతలాకుతలం

**- అనేక కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు**

**- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**వరంగల్,ఆగస్ట్12( వెలుతురు):**
వరంగల్ జిల్లాలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. వరంగల్ నగరంలో వర్షం దంచి కొట్టింది. వరంగల్ నగరంలోని వివేకానంద కాలనీ, సాయి గణేష్ కాలనీ, శివనగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీల్లోకి వరద నీరు భారీగా చేరింది. భారీ వర్షానికి గోకుల్ నగర్, శాంతి నగర్, కాలనీలకు ముంపు ముప్పు పొంచి ఉంది. కరీమాబాద్, రంగశాయిపేట, కాశీబుగ్గ ప్రాంతాలు మోకాళ్ల లోతు వరద నీళ్లలో



కూరుకుపోయాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో ప్రధాన రహదారులపై నీరు చేరడంతో వరంగల్ నగరంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. లోతట్టు- ప్రాంతాల్లో ఇళ్లు, షాపుల్లోకి వరద నీళ్లు రావడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. గడిచిన 12 గంటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 92.9 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర సహాయం కోసం హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు- చేశారు.

# రెండు జడ్పీటిసిల కోసం ఇంత దారుణమా

**- దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యం అపహాస్యం**

**- టిడిపి ఏజెంట్‌లా డిఐజి కోయ ప్రవీణ్**

**- మండిపడ్డ మాజీమంత్రి అంబటి రాంబాబు**

**అమరావతి,ఆగస్ట్12( వెలుతురు):**
పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికలు ఎప్పుడూ జరగనంత ఘోరంగా జరుగుతున్నాయని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 2017లో నంద్యాల కంటే దారుణంగా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు.. మంగవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు, కమలాపురం ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు క్యూ లైన్లో నిలబడి ఓట్లు వేస్తున్నారని.. దొంగ ఓట్లు- వేసిన వాళ్ళ పేర్లతో సహా మా నేతలు వివరాలు తెలిపారన్నారు.. పోలీస్ యంత్రాంగం వైసీపీ నేతలను బూతుల దగ్గరకు రాకుండా అడ్డుకున్నారు.. మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని ఇష్టానుసారం తిప్పారని మండిపడ్డారు.. ఇవాళ ఖాకీ దుస్తులు వేసుకున్న సంగతి మర్చిపోయి టీడీపీ ఏజెంట్ లా ఎన్నిక జరిపే కార్యక్రమం



డీఐజీ కోయా ప్రవీణ్ చేపట్టారని ఆరోపించారు. ఇంత దారుణంగా ఆయన ప్రవర్తిస్తుంటే సమాజం చూస్తూ ఊరుకుంటుందా..? అని ప్రశ్నించారు. పోలీసులు దొంగ ఓట్లు వేసే వాళ్లను అడ్డుకోకుండా వీళ్ళే తీసుకువెళ్లి వేయిస్తున్నారు.. పులివెందుల వైసీపీ కార్యాలయంలో అవినాష్ రెడ్డి కూర్చుంటే స్వయంగా డీఐజీ వెళ్ళారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.. మరో డీఎస్పీ నానా దుర్భాషాలు ఆడారని.. కార్యాలయం బయట ఉన్న జనాన్ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.. మీరు ఖాకీలు వదిలి పచ్చ చొక్కాలు వేసుకుని తిరిగితే బాగుంటు-ంది.. నేను రాజకీయాల్లోకి వచ్చాక ఇలాంటి రాజకీయాలు చూడలేదని విమర్శించారు.. మీరు తీసుకువచ్చిన సంస్కృతి మిమ్మల్ని, మీ కొడుకును వెంటాడదా..? అని నిలదీశారు. చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారు.. మీకు ఓటేసిన వాళ్లకు చంద్రబాబు ఎందుకు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తు న్నారన్న భావన కలగదా..? అన్నారు. పోలీసులే ఎన్నికలు చేసే దుష్ట సంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు వాళ్ళు విచ్చలవిడిగా పోలింగ్ కేంద్రాల్లో అక్రమాలు చేసుకునేందుకు అవినాష్ రెడ్డిని అడ్డుకుంటు-న్నారు.. చంద్రబాబు దగ్గర శెభాష్ అనిపించుకునే ప్రయత్నం చేస్తున్న డీఐజీ కోయా ప్రవీణ్.. దీనికి తప్పనీ సరిగా మూల్యం చెల్లించుకోకతప్పదు.. ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతుంటే మా ఓటు మాకు ఇప్పించండి అని జనం ఎందుకు పోలీసుల కాళ్లు పట్టుకుంటున్నారు.. మహిళలు తమ ఓట్ల కోసం ధర్నాలు చేస్తున్నారు.. అక్కడేం జరుగుతుందో రాష్ట్రం మొత్తం చూస్తున్నారు.. జమ్మలమడుగు వైస్ చైర్మన్ వచ్చి దొంగ ఓట్లు- వేసి వెళ్ళారు.. వైసీపీ కార్యకర్తలు బయటకు రాకుండా చేసి పోలీసుల సమక్షంలోనే దొంగ ఓట్లు- వేసుకున్నారని మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యానించారు.

https://epaper.velthuru.com
వెలుతురు





# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-




ట్రైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.

# 14న విడుదలవుతున్న కూలీ, వార్-2


## తెలుగు రాష్ట్రాల్లో యధావిధిగా టిక్కెట్ రేట్లు

కూలీ, వార్ 2 సినిమాలకు తెలంగాణలో టికెట్లు రేట్లు పెంచబోతున్నట్లు సోమవారం సాయంత్రం నుంచి వార్తలు వైరలయ్యాయి. అయితే ఈ నిర్ణయంపై అటు- అభిమానులతో పాటు- మువీ లవర్స్ కూడా తీవ్రంగా తప్పుబట్టారు. డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచి ఈ దోచుకోవడం ఏంటి అని సోషల్ మీడియాలో నిర్మాతలతో పాటు- తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీంతో టికెట్ ధరలపై నిర్మాతలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. సాధారణ టికెట్ ధరలకే ఈ సినిమా టికెట్‌లను అందుబాటులో ఉంచబోతున్నట్లు- సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించి అప్‌డేట్ రానుంది. మరోవైపు ఈ రెండు సినిమాల బుకింగ్స్ ఓపెన్ కాబోతున్నాయి. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కూలీ సినిమాతో పాటు- హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో రాబోతున్న వార్ 2 చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఈ రెండు డబ్బింగ్ సినిమాలకు తెలంగాణతో పాటు- ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు- పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు- వార్తలు వస్తున్నాయి. కూలీ సినిమాకు తమిళనాడులో అత్యధిక టికెట్ ధర రూ.190 రూపాయలు ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో వచ్చేసరికి ఆ ధర దాదాపు రూ.450 నుంచి రూ.500 వరకు వెళుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హిందీ నుంచి వస్తున్న డబ్బింగ్ చిత్రం వార్ 2 కి కూడా హిందీలో రూ.250 టికెట్ రేట్లు- ఉండగా.. తెలంగాణలో రూ.400 వరకు ఉండబోతుందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇవే రేట్లు- కొనసాగితే.. భవిష్యత్తులో ప్రేక్షకులు థియేటర్లకి రావడం మానేసి.. ఓటీటీ- లేదా.. పైరసీ వెబ్‌సైట్‌లకు అలవాటుపడతారని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సింగపూర్‌లో రజనీ మేనియా

## కూలీ సినిమా కోసం సెలవు ప్రకటించిన ఓ సంస్థ

తలైవర్ సూపర్ స్టార్ రజనీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతడి సినిమా వస్తుందంటే చాలు వరల్డ్ వైడ్‌గా ఉన్న అతడి అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుంటారు. అయితే ఆయన నటించిన తాజా చిత్రం 'కూలీ' విడుదల సందర్భంగా సింగపూర్‌లోని ఓ కంపెనీ తమ ఉద్యోగులకు పెయిడ్ హాలిడే ప్రకటించడం ప్రస్తుతం వైరల్‌గా మారింది. కూలీ సినిమా ఆగష్టు 14న విడుదలవుతున్న సందర్భంగా.. సింగపూర్‌లోని ఫార్మర్స్ కన్‌స్ట్రక్షన్స్ పీటీఈ లిమిటెడ్ అనే సంస్థ తమ తమిళ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసింది. అంతేగాకుండా.. సినిమా మొదటి రోజు ఫస్ట్ షో టికెట్లతో పాటు-, ఆహారం, పానీయాల ఖర్చుల కోసం 30 సింగపూర్ డాలర్లను కూడా అందిస్తామని ప్రకటించింది. ఉద్యోగుల సంక్షేమం, ఒత్తిడి నిర్వహణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఆ సంస్థ వెల్లడించింది. ఈ ప్రకటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, భారతదేశంలోని రజనీ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై




భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర వంటి దిగ్గజ నటు-లు కీలక పాత్రలు పోషిస్తుండటంతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

# రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమిందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.

# వార్-2 లో బాబీ డియోల్ రోల్?

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' కియారా అద్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు- సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా -ల్గ÷కె-మాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీ-వల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. యానిమల్‌తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో




మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని అన్నారు. సూర్య చాలా గొప్ప నటు-డు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. నేను నటు-డిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో' అని తెలిపారు.




# నిరంతరాయంగా కాంతారా-2 చిత్రీకరణ

## కొన్ని ప్రమాదాలు యాధృచ్ఛికమన్న నిర్మాత

కన్నడ మూవీగా విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న చిత్రం 'కాంతారా' ఇప్పుడు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి 'కాంతారా: చాప్టర్1' రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. 'కాంతార2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగ్‌కు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు. సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు- చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్‌లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివని అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు- చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆ తర్వాత ఇటీవల రిషబ్ శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాల య్యాయి. ము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. ఉదయం 4 గంటలకు నిద్రలేచి, 4.30 కల్లా రెడీ అయి, షూటింగ్ స్పాట్‌కు వెళ్లిపోయే వాళ్లం. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 6 గంటలకు చిత్రీకరణ మొదలైపోయేది. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికి తోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాల వల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదని పించిందని అన్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది.



# నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం

**- బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీస్ జారీ**




**హైదరాబాద్,ఆగస్ట్12( వెలుతురు):**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

# ఓటేసేందుకు వెళుతున్న వారిపై దాడి

**కడప,ఆగస్ట్12( వెలుతురు):**
పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా వైసీపీ మూకలు రెచ్చిపోయాయి. ఓటర్లను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు శతవిధాలా ప్రయత్నించారు. ఈ మేరకు దాడులకు సైతం తెగబడుతున్నారు. పులివెందులలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. ఓటు- వేసేందుకు కానేపల్లె నుంచి అచ్చవెల్లికి వెళ్తున్న టీడీపీ శ్రేణులపై దౌర్జన్యం చేశారు. ఓటు- వేయడానికి వెళ్తున్న వారి కారును ఆపి రౌజీయిజం చేశారు.


# పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్న అవినాశ్



**కడప,ఆగస్ట్12( వెలుతురు):**
పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని ముందస్తు అరెస్టు చేసి కడపకు తీసుకెళ్లారు. ఈక్రమంలో వైకాపా కార్యకర్తలు ఎర్రగుంట్ల వద్ద వీరి వాహనాన్ని అడ్డుకున్నారు. అవినాష్‌రెడ్డి కూడలి వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసుల కళ్లుగప్పి ఎర్రగుంట్ల నుంచి అవినాష్‌రెడ్డి తన వాహనంలో వెళ్లిపోయారు. సింహాద్రిపురం వైపు వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆయన్ను వెంబడించారు. పులివెందుల డీఎస్పీ ఆధ్వర్యంలో అవినాష్‌రెడ్డి కోసం గాలిస్తున్నారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

**- అభిశంవసన తీర్మానం స్వీకరించిన స్పీకర్**




**న్యూఢిల్లీ,ఆగస్ట్12( వెలుతురు):**
ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన పక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే పక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

# మంత్రి పదవిపై మరోమారు రాజగోపాల్ కస్సుబుస్సు

**- ఇద్దరం అన్నదమ్ములం సమర్థులమే అని వ్యాఖ్య**

**- ఖమ్మంకు లేని నిబంధన నల్లగొండకే ఎందుకో**



**నల్గొండ,ఆగస్ట్12( వెలుతురు):**
మంత్రి పదవి విషయంలో తనకుకావాలనే అన్యాయం చేయడంపై మరోమారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీనేతల తీరుపై విమర్శలు గుప్పించారు. కేబినేట్‌లో ఇద్దరు అన్నదమ్ములకు పదవులు ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నవారు, పార్టీలో ఇద్దరు ఉన్నారని ముందు తెలియదా అని కూడా ప్రశ్నించారు. మంత్రి పదవి విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మునుగోడు మండలం ఎలగలగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో కలిసి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ గోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన నియోజకరవ్గం మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తనకు అన్యాయం జరిగినట్లేనని రాజ్ గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని.. గత ప్రభుత్వానికి చెప్పానని.. ఈ ప్రభుత్వానికి కూడా చెబుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చింది, మంత్రి పదవి ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ.. అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దని కోరారు. తనకు మంత్రి పదవి ఇస్తామన్నమాట ఆలస్య మైందని.. సమీకరణాలు కుదరటం లేదని ఇప్పుడు ఎందుకు అంటున్నారని ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇవ్వడం ఎందుకు కుదరటం లేదు.. ఆ సమీకరణలు రాకుండా ఎవరడ్డుకుంటున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తనను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకునే సమయంలో మంత్రి పదవి ఇస్తాననే తీసుకున్నారని గుర్తుచేశారు. అప్పుడు తాము ఇద్దరం అన్నదమ్ములం కాంగ్రెస్‌లోనే ఉన్నామని తెలియదా అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తానని రెండోసారి హామీ ఇచ్చారని.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీలో తాము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని గుర్తులేదా అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా కొంతమంది నేతల పరిస్థితి ఉందని విమర్శించారు. తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు కదా అని ప్రశ్నించారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండటం తప్పా అని నిలదీశారు. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమేనని, ఇద్దరం గట్టి వాళ్లమేనని.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని ప్రశ్నల వర్షం కురిపించారు. మంత్రి పదవి ఇవ్వడానికి ఆలస్యమైనా సరే తాను ఓపిక పడుతానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు.. ఇచ్చినప్పుడు ఇవ్వండి. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే.. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అని అన్నారు.

# పులివెందులలో ప్రశాంతంగా ఉప ఎన్నిక

**- ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత**

**- ఓటమి భయంతో వైకాపా నేతలు దిగజారుడు ఆరోపణలు**

**- ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి**




**విజయవాడ,ఆగస్ట్12( వెలుతురు):**
పులివెందులలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని పులివెందల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలపై మంత్రి డోల వీరాంజనేయ స్వామి అన్నారు.లా అండ్ ఆర్డర్ కాపాడుతూ.. ప్రజలకు కడప జిల్లా పోలీసులు భద్రత కల్పిస్తున్నారని వెల్లడించారు. మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రీజనల్ కాన్ఫరెన్స్‌లో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు దాదాపుగా రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నారని మంత్రి ఆరోపించారు. 154 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మంత్రి డోల వీరాంజనేయ స్వామి విమర్శించారు. ఈరోజు పులివెందులలో కూడా వైసీపీ ఓటమి ఖాయమని.. వారు జీర్ణించుకోలేకపోతున్నారని ఆక్షేపించారు. ఓటమిని జీర్ణించుకోలేక రెక్కింగ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే 35శాతం ఓటింగ్ జరిగిందని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారని అంటున్నారని.. మరి టీడీపీ ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుపోతోందని ఉద్ఘాటించారు. వైసీపీ లాగా తాము ధర్నాలు గొడవలు చేయడం లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతానికి పులివెందులలో ఉప ఎన్నిక ప్రశాంతంగా నడుస్తోందని... ఈ ఎన్నికలో కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చట్టాన్ని గౌరవించాలని... ఏకపక్షంగా రాజకీయం చేయటాన్ని ఎవరూ ఉపేక్షించరని హెచ్చరించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో వినూత్నమార్పులు తెస్తున్నామని నొక్కిచెప్పారు. పిల్లలకు వసతి, చదువు పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన బియ్యం ఇచ్చే సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ మరువలేనిదని ఉద్ఘాటించారు. రూ. 143 కోట్లతో హాస్టళ్లను రిపేర్లు చేయిస్తున్నామని.. హాస్టళ్లకు రూ.100 కోట్లకు పైగా నిధులు కేటాయించామని గుర్తుచేశారు. హాస్టళ్లలో ఉన్న పిల్లలు ఎవరూ తక్కువ కాదని అన్నారు. హాస్టళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడించారు. వార్డెన్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ వర్క్ షాప్‌లో చర్చిస్తామని మంత్రి డోల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# కుక్కలను పూర్తిగా నిర్మూలించడం సరికాదు

**- వాటికి షెల్టర్లు ఏర్పాటుచేసి, స్టెరైజేషన్ చేయాలి**

**- కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అభిప్రాయం**

**- సుప్రీం ఆదేశాలు పునః పరిశీలించాలన్న అడవి శేష్**




**న్యూఢిల్లీ,ఆగస్ట్12( వెలుతురు):**
ఢిల్లీ, ఎన్సీఆర్‌లలో వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భిన్నంగా స్పందించారు. రోజు రోజుకు మనం సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లుగా ఉందన్నారు. మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదని.. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదని అన్నారు. కుక్కల నుంచి ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్థానికంగా షెల్టర్ల ఏర్పాటు, స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీధి కుక్కల అంశంలో 'సుప్రీం' ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని అభ్యర్థిస్తూ సినీ నటుడు అడివి శేష్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా లేఖ రాసినట్లు- ఆయన వెల్లడించారు. తీర్పుపై ఇప్పటికే పలు జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ సైతం ఈ విషయాన్ని లేవనెత్తారు. ఈ తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధి కుక్కలున్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు- ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఢిల్లీ వీధుల్లో కుక్కల బెడద, కుక్కకాటు-, రేబిస్ వంటి కారణాల వల్ల మరణాలు పెరుగుతుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. కుక్కలను దూరంగా ఉన్న షెల్టర్లకు తరలించాలని సోమవారం సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆదేశాలు జారీ చేశామని ధర్మాసనం పేర్కొంది. వీలైనంత త్వరగా ఢిల్లీలోని అన్ని ప్రాంతాల నుంచి కుక్కలను దూర ప్రాంతాలకు తరలించాలని అధికారులను అదేశించింది.




# త్వరగా డయాఫ్రాం వాల్ పూర్తి - నిమ్మల

**అమరావతి,ఆగస్ట్12( వెలుతురు):**
పోలవరం ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరం డయాఫ్రంవాల్ మొత్తం పొడవు 1,396 మీటర్లకు గాను 500 మీటర్ల నిర్మాణం పూర్తయిందని, ఇందులో 3 టెంచ్ కట్టర్లు, 3 గ్రాబర్లతో శరవేగంగా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. స్వయంగా సీఎం విడుదల చేసిన షెడ్యూల్‌కు అనుగుణంగా పనులు చేపడుతున్నామని, వరద సమయంలో కూడా పనులకు ఆటంకం కాకుండా నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. అలాగే ఎగువ కాఫర్ డ్యామ్‌ను బలోపేతం చేసేలా బట్రస్ డ్యామ్ నిర్మాణ పనులు ఇప్పటికే 90 శాతానికి పైగా పూర్తయ్యాయని, మొత్తంగా 2027 డిసెంబరు నాటికి పోలవరం ప్రాజెక్టును అందుబాటు-లోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నిమ్మల వివరించారు.

# శిక్షాకాలం పూర్తయిన వారిని వెంటనే విడుదల చేయాలి

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం**

**- సుఖ్‌దేవ్ పహిల్వాన్ కేసు విచారణలో కీలక వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ,ఆగస్ట్12( వెలుతురు):**
నిర్ణీత శిక్ష పూర్తి చేసుకొని మరే ఇతర కేసులో దోషిగా లేదా నిందితులుగాలేని ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీం ఆదేశించింది. శిక్షాకాలం పూర్తి చేసుకున్న ఖైదీలు ఇంకా జైల్లోనే ఉండటంపై ఆందోళన సుప్రీం కోర్టు వ్యక్తం చేసింది.. వివిధ కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సంబంధించి భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 2002లో ఢిల్లీలో నితీశ్ కటారా అనే వ్యాపారవేత్త హత్య కేసులో దోషిగా తేలిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ శిక్షాకాలం పూర్తయినందున అతడిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే వైఖరి కొనసాగితే దోషి జైల్లోనే మరణిస్తాడని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా పహిల్వాన్‌ను ఇంకా జైల్లోనే ఉంచడంపై ప్రశ్నించిన ధర్మాసనం.. ఆయనతో సహా నిర్ణీత జైలు శిక్ష పూర్తయిన దోషులను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. గడువుకు మించి ఇంకా ఎవరైనా దోషులు లేదా నిందితులు జైల్లోనే ఉన్నారా? అనే విషయాన్ని తెలుసుకోవాలని, తాజా తీర్పు కాపీలను అన్ని రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులకు పంపించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఢిల్లీలో 2002లో చోటుచేసుకున్న ఓ పరువుహత్య అప్పట్లో సంచలనం రేపింది. నితీశ్ కటారాను పెళ్లి మండపం నుంచే కిడ్నాప్ చేసిన సుఖ్‌దేవ్ పహిల్వాన్ బృందం అతడిని హత్య చేశారు. ఈ కేసులో సుఖ్‌దేవ్‌కు జీవితఖైదు పడింది. 2015లో ఈ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు.. శిక్ష తగ్గింపు లేకుండా 20 ఏళ్లపాటు- జైల్లోనే ఉండాలని ఆదేశించింది. ఈ ఏడాది మార్చితో శిక్షాకాలం పూర్తికావడంతో తనను విడుదల చేయాలంటూ సుఖ్‌దేవ్ సుప్రీంను ఆశ్రయించాడు. విచారించిన సుప్రీం ధర్మాసనం సుఖ్‌దేవ్ పహిల్వాన్ అలియాస్ సుఖ్‌దేవ్ యాదవ్‌ను విడుదల చేయాలని జులై 29నే అదేశించింది. అయితే, అతడి ప్రవర్తనను విశ్లేషించిన శిక్షా సమీక్ష బోర్డు విడుదల చేసేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై సర్వోన్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. 20ఏళ్ల పూర్తయినందున పహిల్వాన్ విడుదల సాధ్యం కాదని, శిక్ష తగ్గించాలన్న అభ్యర్థనను ప్రభుత్వం అనుమతించినప్పుడే జైలు నుంచి బయటకు రాగలడని ఢిల్లీ ప్రభుత్వం చేసిన వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com